54920

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

ఫిబ్రవరి 17, 2008



కథా నిలయం
Entered
శ్రీకాకుళం

ప్రకాశ్ ఆమ్టే విచిత్ర విశ్వం

'హేమలకసా'

HAPPY BIRTHDAY

హ్యాపీ బర్త్‌డే

(2008 ఫిబ్రవరి-17నుంచి
2008 ఫిబ్రవరి-23వరకు)

రామ్ ఆర్యన్
2సం॥, ఫిబ్రవరి-17
వినీల-రాజీవ్
వీడీవాస్ కాలనీ-ఖమ్మం

ఆకాష్‌రెడ్డి
3సం॥, ఫిబ్రవరి-2005
లక్ష్మి-వెంకట్‌రెడ్డి
గోకుల్‌నగర్-హైదరాబాద్

మదన్‌కుమార్
1సం॥, ఫిబ్రవరి-17
శ్రావణి-శ్రీనివాస్
జియాగూడ-హైదరాబాద్

షాపున్నిసా
6సం॥, ఫిబ్రవరి-23
రెహానాబేగం-షాపుద్దీన్
కుప్పానగర్-మెదక్

వై. చెరిష్
1సం॥, ఫిబ్రవరి-22
సుభాషిణి-విక్రమ్
ఖమ్మం

ఎం. ఈశ్వర అరవింద్
భవాని-గౌరీశంకర్
పువ్వులబాగ్‌కాలనీ-విజయనగరం

ఎం. త్రివేణిరమ్య మాధురి
10సం॥ఫిబ్రవరి-1998
భవాని-గౌరీశంకర్
పువ్వులబాగ్‌కాలనీ-విజయనగరం

ఎం. బబ్లూ
5సం॥, ఫిబ్రవరి-2003
రేణుక-శ్రీనివాస్
దీపాయంపల్లి-మెదక్

జె. పూజిత్‌కుమార్
జయలక్ష్మి-లక్ష్మయ్య
ఉప్పల్-హైదరాబాద్

జి.వి. రోహన్-రోషన్
5సం॥, ఫిబ్రవరి-22
రజిత-మోహన్
వైరా-ఖమ్మం

బి. వెంకటేష్
7సం॥, ఫిబ్రవరి-2001
విజయలక్ష్మి-శ్రీనివాసరావు
శ్రీకాకుళం

ఎంవిఎస్. కౌశిక్
7సం॥, ఫిబ్రవరి-2001
నాగలక్ష్మి-రామాంజనేయులు
పులివేందుల-కడప

షేక్ మోసిన్ అలి
4సం॥, ఫిబ్రవరి-20
షాహిన్-జహంగీర్
మౌలాలి-హైదరాబాద్

నిజాయితీగా పనిచేయాలి



మన అతిథి

పేరు : డాక్టర్ లాల్జీ సింగ్
పుట్టిన తేది : 5.7.1947
స్వస్థలం : కలావరి, జౌనాపూర్, ఉత్తరప్రదేశ్
విద్య : బనారస్ హిందూ యూనివర్శిటీ నుంచి ఎంఎస్సీలో గోల్డ్‌మెడల్, ఎడిన్‌బర్గ్ యూనివర్శిటీ నుంచి పిహెచ్‌డి
హోదా : సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులార్ బయాలజీ డైరెక్టర్
నచ్చిన వ్యక్తులు : గాంధీజీ
బలం : నిజాయితీ, కష్టపడి పనిచేసే తత్వం, సిన్సియారిటీ
బలహీనత : ఎక్కువ మందితో కలవలేకపోవడం, స్నేహం చేయలేకపోవడం
మరచిపోలేని సంఘటనలు : భారత దేశంలో మొదటి సారిగా డిఎన్ఎ ఫింగర్ ప్రింట్ టెక్నాలజీని అభివృద్ధి చేయడం. దీని ఫలితాలు సామాన్యుడికి అందుబాటులోకి రావడం. రాజీవ్ గాంధీ, బియాంత్ సింగ్ హత్య వంటి కొన్ని కేసులు దీని ద్వారా పరిష్కారం కావటం. జౌనాపూర్‌లోని అన్నయ్య భార్య, ఇద్దరు పిల్లలను బందిపోటు దొంగలు హత్య చేయడం
అలవాట్లు : తోటపని
ఆశయం : గాంధీజీ కలలు కన్న భారత దేశం రూపొందాలని
అవార్డులు : యంగ్ సైంటిస్ట్ అవార్డ్ (1974), పద్మశ్రీ (2004), ఇంకా మరెన్నో...
సైంటిస్ట్ అవ్వకపోతే : గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చాను. ఒక వేళ సైంటిస్ట్ అవ్వకపోతే... ఏదో ఒక రంగంలో ఉన్నత స్థానంలో ఉండేవాణ్ణి

ప్రపంచంలోని అన్ని దేశాల్లో కన్నా మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నతమైనవి. కుటుంబ వ్యవస్థ గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువగా ఉంది. దీని ప్రాధాన్యత తగ్గడం లేదు. గ్రామాలు భారతదేశపు పట్టుగొమ్మలని గాంధీజీ అన్నారు. ఇప్పటికీ గ్రామాల్లోనే వీటిని పాటించేవారు, ఆచరించేవారు ఉన్నారు. కొద్ది మంది (మెట్రో నగరాల్లో) మాత్రమే వీటిని ఆచరించడం లేదు. ప్రపంచంలో ఏ దేశంలో లేనంత మంది యువతీయువకులు మన దేశంలో ఉన్నారు. వీరే దేశాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తారు. ఏ పని చేసినా నీతి, నిజాయితీతో పనిచేయాలి. కాలానికి మనం విలువనిస్తే, కాలం మనల్ని ఆదుకుంటుంది. మనల్ని ఒకరు గౌరవించాలంటే ముందు వారిని గౌరవించడం నేర్చుకోవాలి. ఎదుటి వారికి సహాయం చేయాలే గాని, ప్రతిఫలం ఆశించకూడదు. నేటి యువతకు నైతిక విలువలు, కుటుంబ వ్యవస్థ, వివాహ వ్యవస్థ ప్రాముఖ్యతను గురించి వివరించాలి.

L. Singh

ఈ సంచికలో....

టపా	...	2
ఆరోగ్యం	...	3
సీరియల్	...	8
సినిమా కబుర్లు	...	10
రుచి	...	11
బాలనేస్తాలు	...	12
అట్టమీద కథ	...	14
లాహిరి లాహిరిలో	...	20

ఇంకా...

మంచిపుస్తకం ...6
మరపురాని తార
మనోజ్ఞ స్మృతులు

చూద్దామా ... 4
చూడదగ్గ ప్రదేశం హంపి

విజ్ఞాన వీచిక...	...	22
నవ్వుల్ పువ్వుల్	...	23
కొత్త పుస్తకాలు	...	24

కథ ... 18
కుంటి కాకి



'దాహం' ముగింపు బాగుంది

ఫిబ్రవరి తొలి ఆదివారం సంచిక స్నేహ అట్టమీది కథ సుశీలమ్మ అభిమానులందరికీ ఎంతో నచ్చేవిధంగా ఉంది. అంతటి గానకోకిల తెలుగు వారవడం, మనందరికీ గర్వ కారణమే! 'దాహం' కథ చాలా బావుంది. కథను నడిపించిన తీరు, ముగించిన విధం బావుంది. 'ఆరోగ్యం' శీర్షికలో అందించిన వివరాలు ఉపయోగకరంగా వున్నాయి. రోగి ఆరోగ్య చరిత్రను అడగకుండా శస్త్రచికిత్స చేయడం వైద్యుడి తప్పిదం. అలాగే తన ఆరోగ్య చరిత్రను చెప్పకపోవడం రోగికే పెను ప్రమాదమన్నది అక్షరాలా నిజం. 'అమెరికన్ దేగ' సీరియల్ ఉత్కంఠభరితంగా కొనసాగుతోంది. 'సినిమా కబుర్లు'లో అంజలీదేవి సినీపరిశ్రమకు చెందిన నాటి, ప్రస్తుత పరిస్థితుల గురించి, సునిశితంగా స్పందించిన తీరు, అభినందనీయం. 'బాలనేస్తాలు' శీర్షికలో పజిల్స్‌తోపాటు సరదా కాలమ్స్ వంటివాటిని ఎక్కువగా అందిస్తే బావుంటుంది. ఔత్సాహిక రచయితలు నిరంతర అధ్యయనం అవశ్యాన్ని గుర్తించాలంటున్న 'మునిపల్లెరాజు'గారి అభిప్రాయం అనుసరణీయంగా ఉంది. 'విజ్ఞాన వీచిక'లో 'సృష్టి-ప్రతిసృష్టి' అంశం ఎంతో వివరణాత్మకరంగా ఉంది.

నేమాన సుభాష్ చంద్ర బోస్, ఇలిసిపురం, శ్రీకాకుళం.

అప్పటి రోజులు గుర్తొచ్చాయి

స్నేహ సంచికలో వచ్చిన పెండ్యాల మురళి సినిమా కబుర్లు, ఫొటోలు చాలా బాగున్నాయి. 'లవకుశ'లో శ్రీరాముడు (ఎన్‌టిఆర్), సీత (అంజలి)తో కలిసి వున్న ఫొటో ముచ్చటగా ఉంది. ఒక్కసారి అప్పటి రోజులు గుర్తొచ్చాయి. ఈసారి ఆదివారం అదే ఫొటోను కలర్‌లో 4×2 సైజులో ముద్రించవలసిందిగా మనవి చేస్తున్నాను.

టి. సుబ్బారావు, పేర్నమిట్ట, ప్రకాశంజిల్లా.

బాప్‌రే

కొత్త సంవత్సరం తొలి మాసం చివరి ఆదివారపు స్నేహ సంచికలో 'బీడు జీవితాల ఆనందవనం' ఆమూలాగ్రం స్ఫూర్తి దాయకంగా చదివింపజేసింది. బాబా ఆమ్టేను వరించిన సన్మాన సత్కారాల లిస్టు.. వారి ఖ్యాతిని చెప్పకనే చెబుతున్నట్లుగా ఉంది. 'బాప్‌రే' దృశ్యామాలిక ఆశ్చర్య డోలికల్లో తేలియాడేలా చేసింది. కలికాలపు గమ్మత్తుల్లో ఇదీ చేరిందన్న మాట! 'ఆరోగ్యం'లో డాక్టర్ అనిల్‌గారు కడుపు నొప్పిలో ఉన్న రకాలను చాలా చక్కగా వివరించారు. ఏ నొప్పి ఏ కారణం వల్ల వస్తుందో లక్షణాలను బట్టి ఏ రకమైన కడుపు నొప్పిగా నిర్ధారించవచ్చో చక్కగా అర్థమయ్యేలా అందించారు. 'సినిమా కబుర్లు'లో అందెశ్రీ పేర్కొన్నట్టు పాలకుల బుద్ధులు మారితేనే ఆదర్శ సమాజం ఏర్పడుతుంది. ఓ మంచి పుస్తకం కాలమ్ ద్వారా ప్రతివారం ఏదో ఒక పుస్తకం గురించిన సంపూర్ణ సమాచారం మాకందుతోంది. మన అతిథిగా విచ్చేసిన కాట్రగడ్డ అనురాధ గారన్నట్టు నిజంగానే భ్రూణహత్య హేయమైన చర్య. మనసున్న ప్రతివారు అంగీకరించతగిన సత్యం ఇది.

ఎన్.ఎస్.బి, గాజువాక.

మహనీయుల పరిచయం అవసరం

ఆదివారం సంచికలో మునిపల్లె రాజుగారిని పరిచయం చేసినందుకు కృతజ్ఞతలు. నేడు తల్లిదండ్రుల్ని... పెద్దల్ని మరిచిపోతున్నట్టే మాలాంటి వారికి మార్గదర్శకంగా నిలబడే పాతతరం రచయితల్ని సాహితీవేత్తల్ని మీడియా మరిచిపోతున్నది. మమ్మల్నీ మరిచిపోమంటూ ఏవేవో పాశ్చాత్య పు చెత్తనంతా దిగుమతి చేసి మా కళ్ల ముందు నిలబెడుతున్నది. భరించలేక పోతున్నాం. దయచేసి మాకు సన్మార్గాన్ని చూపగలిగే మహనీయుల్ని, రచయితల్ని వారి వాక్కుల్ని వారి జీవితాల్ని పరిచయం చేయండి చాలు. ఫ్యాషన్, సినిమా, క్రికెట్లు మా కాలాన్ని... జీవితాల్ని కరకరలాడించేవే తప్ప ముందుకు నడిపేవికాదు.

ఎం. భండారి, కాచిగూడ, హైదరాబాద్.

చదివి తరించాం

ఎన్నో అర్థవంతమైన పాటలు పాడి ఎంతోమంది శ్రోతలను తన గాన మాధుర్యంతో తడిపిన మా అభిమాన గాయని పి.సుశీల గురించి ఈ ఆదివారం ప్రజాశక్తి అను బంధంలో చదివి తరించాం. ఎన్నో అవార్డులు సాధించిన సుశీల నిజంగా అభినందనీయురాలు. అలాగే రుచి శీర్షికలో ఈ వారం మాకు ఎంతో ఇష్టమైన బాంబినో పులిహోర ఎలా చేయాలో తెలుసుకున్నాం. ఎన్నో మంచి విషయాలను ప్రతీ ఆదివారం

అందిస్తున్నందుకు ధన్యవాదాలు.

గొల్లమందల సురేష్ కుమార్, సీతారాంపురం, ఖమ్మం.

ఈ వారం స్నేహలో సుశీలమ్మ గురించి చదివి చాలా సంతోషించాం. ఇలాగే ఎప్పుడైనా సందర్భం వచ్చినప్పుడు తెలుగు పెద్దలను పరిచయం చేస్తే బాగుంటుంది. వారు ఎలాంటి పరిస్థితుల్లోంచి ఇంత పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నారు? ఈ స్థితికి రావడానికి ఎంతగా కృషి చేశారు? వంటి వివరాలు ఇస్తే స్ఫూర్తి దాయకంగా వుంటుంది. చదివిన పాఠకుల్లో కనీసం ఒక్కరు ఆ మార్గాన్ని చేపట్టినా మంచిదేకదా.

కందుల విశాలాక్షి, చీరాల.

ఆకట్టుకుంటున్న బాలల కథ

చివరి పేజీలో రంగుల్లో ఇస్తున్న బాలల కథ బాగుంటోంది. పిల్లలను బాగా ఆకర్షిస్తోంది. దానికోసం మా పిల్లలు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తుంటారు. ఇలాంటి కథలను ప్రతివారం ఇస్తే మరింత బావుంటుందికదా.

ఎం. రాంబాబు, పెదకాకాని.

ఆహ్వానం

మీరు జోక్స్ బాగా వేస్తారా! వాటిని విన్న మీ స్నేహితులు, సహోద్యోగులు, ఇరుగుపొరుగు పడీపడీ నవ్వుతారా! మరైతే ఇంకా ఆలోచిస్తున్నారేంటండీ బాబూ. మా పాఠకులను కూడా మీ జోక్స్‌తో కడుపుబ్బా నవ్వించండి. గిలిగింతలు పెట్టండి. మీరు రుచికరమైన వంటలు, అల్పాహారాలు, పానీయాలు... చేస్తుంటారా. వెజ్, నాన్ వెజ్ కూరలు వెరైటీగా చేస్తుంటారా. వెంటనే ఓ కాగితం, పెన్నూ తీసుకోండి. మీరు మాకు పంపదలచుకున్న వంటకానికి కావాల్సిన పదార్థాలు, కొలతలు, వండే విధానం వివరంగా రాసి మాకు పంపండి. ప్రచురిస్తాం.

మా చిరునామా: ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్-20.

ఆరోగ్యం

డాక్టర్ టి.శంకర్,
దంత వైద్య నిపుణులు,
హైదరాబాద్.
ఫోన్ : 9441333906

కథా నిలయం
శ్రీకాకుళం

ఈన్యూక్లియేషన్



దంత వైద్యంలో "ఈన్యూక్లియేషన్" అనేది కాస్త పెద్ద చికిత్సగానే చెప్పాలి. అలా అని భయపడాల్సినంత పెద్దదేమీ కాదు. పుట్టుకతోగాని, పెరుగుదల సమయంలో లోటుపాట్ల వలనగాని, పళ్ళ వల్లగాని, ఏర్పడిన తిత్తులను శస్త్రచికిత్స పద్ధతిలో మొదలుకంటూ తీసివేయడాన్ని "ఈన్యూక్లియేషన్" అంటారు. ఇలాంటి తిత్తులలో చీముగాని, చెడు నీరు, గాలిగాని వుండవచ్చు. దవడలో తిత్తివున్నదీ, లేనిది అది వున్న ప్రాంతం లేదా వూహించిన ప్రాంతాన్ని ఎక్సరే ఫొటో తీసి చూడడం ద్వారా తెలుస్తుంది.

తిత్తులన్నింటిలోను సాధారణంగా కన్పించేవి పెరియో డాండల్ తిత్తులు. వీటి తరువాత చెప్పుకోదగ్గవి మూల తిత్తులు. ఎదుగుతున్న పళ్ళ వల్ల వచ్చే తిత్తులు అయితే శస్త్ర చికిత్సల విషయంలో ఒక్కోదానికి ఒక్కో పద్ధతి వుంటుంది.

మూలతిత్తి ఎట్లా వస్తుంది?

మూలతిత్తి సాధారణంగా పంటికి దెబ్బ తగలడం వల్ల లేదా దెబ్బ తగిలిన కొన్ని సంవత్సరాలకు, పన్ను చచ్చుపడిపోయి పల్ప్ కుహరం అంతా వ్యాధి గ్రస్తమయిన తర్వాత ఇటువంటి చీముతిత్తులను ఏర్పరుస్తుంది.

విపరీతంగా నొప్పి రావడం, చిగురు కింద నుంచి చీము రావడం నోరంతా దుర్వాసన కలగడం జరుగుతుంది. అందుచేత శస్త్రచికిత్సకు ముందు పంటికి 'మూల చికిత్స' చేస్తారు. కొన్ని సందర్భాలలో పన్ను తీసివేయడం వల్ల పరిస్థితి మెరుగుపడవచ్చు. కాని ఎక్కువ సందర్భాలలో పన్ను తీసినా ప్రయోజనం వుండదు. కనుక శస్త్ర చికిత్స తప్పనిసరి అవుతుంది.

బాధను భరించలేక, నోటి దుర్వాసన తట్టుకోలేక కొంతమంది పన్ను తీసివేయమని పట్టు బడ్తారు. అలాంటివారు తొందరపడక వైద్యుల సలహా మేరకు శస్త్ర చికిత్స చేయించుకోవడం ఆరోగ్యప్రదం.

శస్త్రచికిత్స ఎట్లా చేస్తారు?

పంటిని యథాతథంగా వుంచుకోవలసి వచ్చినప్పుడు 'ఈన్యూక్లియేషన్' శస్త్ర చికిత్సకు ముందు ఆ పంటికి మూల చికిత్స చేస్తారు. ఈ విషయం ముందే చెప్పుకున్నాం. తరువాత శస్త్ర చికిత్స చేయదలచుకొన్న ప్రాంతంలో తిమ్మిరి మందుతో మొద్దుబారుస్తారు. తిమ్మిరి అయి నట్టుగా, పరీక్షల ద్వారా రుజువైన తరువాత శస్త్ర చికిత్స ప్రారంభమవుతుంది.

మొదట వ్యాధిగ్రస్తమైన పన్నుకు ఇరువైపులా రెండు పళ్ళ దూరం వరకు పంటికి ఎగువ వుండే చిగుళ్ళను సున్నితమైన పదునైన పరికరంతో పైకి లేపుతారు. ఇలా కాకుండా ఒక్కోసారి తిత్తి తిన్నగా దవడ మీద వుండే సున్నితమైన చర్మాన్ని అర్థ చంద్రాకారంలో గీటుపెట్టి పైకి లేపుతారు.

ఆశించిన విధంగా పైచర్మాన్ని లేపి దవడ ఎముక పైన మూలానికి తిన్నగా సున్నితమైన పరికరాలతో నిర్ణీత ఆకృతిలో రంధ్రాలు వేసి, జాగ్రత్తగా ఎముక భాగాన్ని తొలగిస్తారు. ఏర్పడిన రంధ్రముగుండా చీము తిత్తిని కనుగొని అది కదిలిపోకుండా జాగ్రత్తలు తీసుకొంటూ, చుట్టూరావున్న మలిన కణజాలాన్ని తొలగిస్తారు. క్యూరెట్ల సహాయంతో చీముతిత్తిని జాగ్రత్తగా ఎముక నుండి వేరు చేస్తారు. పూర్తిగా తిత్తి ఎముక నుండి విడివడిన తరువాత టిష్యూఫోర్‌సిప్స్ సహాయంతో జాగ్రత్తగా తిత్తిని బయటకు లాగుతారు. తిత్తి పూర్తిగా బయటకు వచ్చిన తరువాత శుభ్రమైన నీటితో తిత్తి తీయగా ఏర్పడిన ఖాళీ భాగాన్ని జాగ్రత్తగా కడుగుతారు. కుహరమును, దూదితో వత్తి మందులో ఉంచిన గాజు గుడ్డను దీనిలో ఉంచి దాని చివరి భాగాన్ని బయటకు ఉండేటట్లు చేసి చర్మానికి కుట్లు వేస్తారు. నిర్ణీత సమయంలో గాజుగుడ్డను, కుట్లను తీసి వేస్తారు. అనతి కాలంలో పుండు తగ్గిపోతుంది. దంత వైద్యంలో సాధారణంగా శస్త్రచికిత్సానంతరం ఇంటికి పోవచ్చు కాని ఇలాంటి చికిత్స విషయంలో మాత్రం కొన్ని రోజులు ఆసుపత్రిలో వుండవలసిన అవసరం ఉంటుంది.

శస్త్ర చికిత్స తరువాత వచ్చే ఇబ్బందులు

శస్త్ర చికిత్స జరిగినప్పుడు రోగి సరైన జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడు ఎలాంటి ఇబ్బందులు రావు. కాని పైవాటిలో ఏది లోపించినా ఇబ్బందులకు గురికాక తప్పదు. శస్త్రచికిత్స జరిగిన మరునాటికి కుట్లు వేసిన భాగం వ్యాధిగ్రస్తం కావచ్చు. రక్తపుగడ్డ ఏర్పడవచ్చు. ముఖ్యమైన నరాలు దెబ్బ తినవచ్చు.

జాగ్రత్తలు

శస్త్ర చికిత్స జరిగిన తరువాత వాపు రావడం అనేది సర్వ సామాన్యం. అలా అని అశ్రద్ధ చేస్తే ప్రమాదకర పరిస్థితులు ఏర్పడవచ్చు. అందుచేత ముందు జాగ్రత్త చర్యగా శస్త్ర చికిత్స జరిగిన ప్రాంతాన్ని, సుమారు పదిగంటలపాటు అరగంట కొకసారి ఐస్‌గడ్డలతో కాపడం పెట్టాలి. వేడి వస్తువులతో కాపడం పెడితే దవడ మరింతగా వాస్తుంది.

ఇకపోతే, వ్యాధిగ్రస్తం కాకుండా వైద్యుల సలహా ప్రకారం వ్యాధి నిరోధక బిళ్ళలను, బాధ నివారణ బిళ్ళలను క్రమం తప్పకుండా వాడుకోవాలి. రక్తపు గడ్డలు ఏర్పడకుండా ఆది లోనే జాగ్రత్తలు తీసుకోవాలి. రక్తస్రావం ఆగని సందర్భంలో ఆ విషయం వైద్యుల దృష్టికి తెచ్చినప్పుడు అవసరమైతే రక్త నాళాలకు కుట్లువేసి రక్తస్రావాన్ని అరికడతారు. లేకుంటే రక్తపు గడ్డలు తప్పవు. శస్త్ర చికిత్స జరిగిన తరువాత ఎక్కువగా తుమ్మడంగాని, దగ్గడంగాని చేయకూడదు. సాధ్యమైనంత వరకు కొన్ని గంటలపాటు నోరు తెరుచుకొని ఉండడమే మంచిది.

నష్టాలు

పన్ను వ్యాధిగ్రస్తమై మూలతిత్తి ఏర్పడినప్పుడు దాన్ని అశ్రద్ధ చేస్తే చిగురు గుండా చీము స్రవించడం, బొబ్బలు వచ్చి పగలడం తద్వారా ఎముక భాగం క్రమంగా కరిగిపోవడం జరుగుతుంది. కొన్ని పరిస్థితుల్లో పంటితో పాటు కొంత ఎముక భాగం కూడా తొలగించవలసిన పరిస్థితి ఏర్పడవచ్చు. నోటి దుర్వాసన భరించలేనంతగా వుంటుంది. వ్యాధిగ్రస్తమైవున్న ఈ పళ్ళు శరీరంలో ఇతర వ్యాధులను కూడా కలిగించవచ్చు.

సలహా

దెబ్బ తగలడం వల్లగాని, మరి ఏ ఇతర కారణాల వల్లగాని, పంటి రంగులో మార్పు వచ్చి, మూల తిత్తి ఏర్పడినట్లుగా గుర్తించి నప్పుడు తక్షణం మూల చికిత్స చేయించుకొని, ఆ తరువాత శస్త్ర చికిత్స చేయించుకోవడం ఆరోగ్యప్రదం. ✲

యాజీవ్

చూడదగ్గ ప్రదేశం హంపి

మన దేశంలో రాచరికపు ఆనవాళ్లు దాదాపు అంతరించిపోయినా, దాని తాలూకు శిథిలాలు చాలానే ఉన్నాయి. వాటిలో చాలా వరకు పాడైపోయినా కొన్ని మాత్రం గట్టిగా ఉన్నాయి. అటువంటి శిథిలాలు చారిత్రాత్మక సందర్శనా ప్రదేశా లుగా గుర్తింపు పొందాయి. అనేక మంది దర్శనానికి నోచుకుంటున్నాయి. అటువంటి ప్రము ఖమైన స్థలాలలో యునెస్కో గుర్తింపు పొంది, ప్రపంచంలోని చారిత్రాత్మక ప్రదేశాలలో హంపి ఒకటి.

రాతి రథం

ఏకశిల నంది వున్నదిక్కడే

ఒకనాటి విజయనగర సామ్రాజ్యానికి ముఖ్య పట్టణంగానే కాక రాజధానిగా ఒక వైభవం చూపిన హంపి సుమారు 700 సంవత్సరాల క్రితం నిర్మించబడిన పట్టణం. తుంగభద్రానదీ తీరాన 1336లో హక్కా, బుక్కాలచే ఇది కట్టబడింది. ప్రస్తుతం ఈ రాజధాని పట్టణం ఉత్తర కర్నాటకలోని బళ్లారి జిల్లా, హోస్పేట తాలూకాలోని ఒక చిన్న గ్రామం. పురాణాల ప్రకారం తుంగభద్రా నది పేరు పంపా. పంపా నుండి హంపె... హంపి వచ్చినట్టు చెబుతారు.

కిష్కింధేహంపి: రామాయణం లోని వానర రాజ్యమైన కిష్కంధనే ఈ హంపిగా చెప్పుకుంటారు! హంపి చుట్టు పక్కల కూడా రామాయణ కథకు సంబంధించిన పేర్లతో కూడిన ప్రదేశాలు కనిపిస్తాయి. మాతంగ కొండ హంపికి తూర్పున ఉంది. ఇక్కడే సుగ్రీవుడు దాక్కున్నాడని ప్రతీతి. మాల్యవంత కొండపై రఘునాథ ఆలయం, అందులో రాముడి విగ్రహం కూడా ఉన్నాయి.

హంపి కంటే ముందు ఆనెగొంది విజయనగర సామ్రాజ్యానికి రాజధానిగా ఉండేది. ఆనెగొందిలో నవబృందావన అనే పేరుతో గుడి ఉంది. ఈ గుడిలోని శిలలకు ప్రాణం ఉందని నమ్ముతుంటారు! అందుకే వీటిని తాకనివ్వరు.

అద్భుతమైన రాతిరథం: హంపిలో అనేక గుళ్లున్నాయి. వాటిలో చాలా వరకు ఇప్పటికీ పూజలతో హడావుడిగా ఉంటాయి. హంపి వెళ్ళిన వాళ్ళకి విఠల దేవాలయం మర్చిపోలేని అనుభూతిని ఇస్తుంది. అద్భుతమైన శిల్పకళా సంపద ఇక్కడ దర్శనమిస్తుంది. ఈ గుడి ప్రాంగణంలో అనేక విశాలమైన గదులు, గుళ్లు ఉంటాయి. విఠల దేవాలయాన్ని 15వ శతాబ్దంలో నిర్మించారు. ఏక అనేక శిలా స్తంభాలతో పాటు శిలారథం కూడా చాలా ప్రముఖమైనది. రాతి చక్రాలున్న ఈ రథాన్ని పూర్వకాలంలో ఉపయోగించేవారని అంటారు. ప్రస్తుతం దానిని



కదలకుండా అమర్చారు. హంపి అనగానే మనకు ఈ రాతిరథమే గుర్తు కొచ్చేంత విశిష్టత ఉన్నది. దీనిలో విష్ణువు వాహనమైన గరుడు విగ్రహం ఉండేదట. ఏకశిలా నిర్మాణంలా కనిపించే ఈ రథం అనేక గ్రెనైట్ శిలలతో నిర్మించబడింది. అద్భుతమై శిల్పకళా నైపుణ్యంతో రాళ్లు కలిసిన చోట్లను కనిపించకుండా చేశారు అప్పటి మహా శిల్పులు. ఈ రథం కింది భాగంలో ఇంకా ఆ కాలంలో వేసిన రంగులు కనిపి స్తుంటాయి. ఈ రథం ముందు రెండు ఏనుగుల శిల్పాలు రథాన్ని లాగినట్టు అమర్చబడ్డాయి. వాస్తవానికి రెండు గుర్రాలు రథాన్ని లాగినట్టు చెక్కారట. గుర్రాల తాలూకు తోలు, వెనక కాళ్ళు, ఇప్పటికీ కనిపిస్తుంటాయి.

శిలారథాన్ని దాటి వెళితే విశాలమైన మహామంటపం కనిపిస్తుంది. శిల్పకళతో అలరారే అనేక ఏకశిలా స్తంభాలు దీని ప్రత్యేకత. వీటిలో సరిగమప వంటి శబ్దాలు పలకడం మరీ ప్రత్యేకత.

ఈ హాలు తూర్పు భాగంలో సంగీత కారులు ఉన్నట్టు చెక్కిన స్తంభాలుంటాయి. ఉత్తర భాగంలో నరసింహావ తారం తాలూకు శిల్పాలు కనిపిస్తాయి. స్తంభాల పైచివరలు, గది లోపలి కప్పు కమలం ఆకారంలో చెక్కబడ్డాయి.

ఇంకా ఇక్కడ విరూపాక్ష గుడి కూడా చూడదగిందే. విరూపాక్ష గుడిని పంపాపతి దేవాలయం అని కూడా అంటారు. ఇది విజయనగరం సామ్రాజ్యం ఏర్పడక ముందే ఉండేదట. ఈ గుడికి 160 అడుగుల ఎత్తైన గోపురం ఉంది.

హంపి బెంగుళూరు నుండి 353 కిమీ, బళ్లారి నుండి 74 కిమీ ఉంటుంది. హొస్పేట్ నుంచి హంపి 13 కిమీ దూరాన ఉంది.

హంపిలో చూడవలసిన ప్రదేశాలు-హంపి బజారు, ఏకశిలా ఎద్దు, లక్ష్మీనరసింహ గుడి, హేమకూట కొండ, కమల మహల్ వంటివి.

చరిత్ర, ప్రకృతి, కొండలు, గుట్టలు, శిలలు, శిల్పాలు అంటే మక్కువ ఉన్నవారు లేనివారు... అందరూ చూడదగిన ప్రదేశం హంపి.

❄





కలువ మహల్

సరిగమలు పలికే స్తంభం





విరూపాక్ష దేవాలయం









మరపురాని తార మనోజ్ఞ స్మృతులు

తెర

ఈ సంకలనంలో పాత్రికేయులు రాసిన వ్యాసాలు చాలా వున్నాయి. నవ్యలో వి.బాబూరావు వివిధ సందర్భాల్లో రాసినవి వాటిలో ప్రధానంగా చెప్పుకోవాలి. సావిత్రి నట జీవిత చరిత్ర. ఆటు పోట్లు అన్నిటినీ ఆయన విపులంగానూ పొందికగానూ అందించారు. ఎమ్బీఎస్ ప్రసాద్ వ్యాసం కూడా ఈ కోవకే చెందుతుంది. అలాగే సీనియర్ సినీ కాలమిస్టు మళ్లీప్రియ నాగరాజు ఆమె నటజీవితం తాలూకు వివరాలు సమగ్రంగా అందించడం చూస్తాం. మరికొంతమంది పాత్రికేయులు మద్రాసులో ఆమె చివరి రోజులను కూడా ప్రత్యక్షంగా చూసి అక్షరీకరించారు. పి.రామారావు రాసిన 'సావిత్రి కథ'లో ఆమె ఆఖరి రోజుల నరక యాతనను వర్ణిస్తారు.



తెలుగు వారికి ఏ విషయంలోనైనా ఎన్నయినా తేడాలుండవచ్చు గాని సావిత్రికి సాశ్రు నివాళులర్పించడంలో అందరూ ఏకీభవిస్తారు. వేర్వేరు హీరోల వీరాభిమానులు కూడా ఆమెకు అత్యున్నత స్థానం ఇస్తారు. నిండైన ఇల్లాలు లేని ఇల్లు ఎలాంటిదో సావిత్రి ప్రస్తావన లేని తెలుగు సినిమా చరిత్ర అంత వెలితిగా వుంటుంది. ఆమె అత్యంత విషాదకరంగా అస్తమించి రెండున్నర దశాబ్దాలైనా మరపురాని కళా 'దేవత'గా ఆరాధనలందుకుంటూనే వుంది. అలాంటి నటీమణికి సంబంధించిన అనేకానేక విశేషాలు, జ్ఞాపకాలు, అన్నిటినీ మించి అందమైన అరుదైన ఛాయా చిత్రాల సంకలనం 'సావిత్రి'. కళాభిరుచి గలవారెవరైనా చూడకుండా వుండలేని అపురూప కానుక. సినిమా రంగంపై నిరంతర నిర్విరామ కృషి చేస్తున్న హెచ్.రమేష్ బాబు నుంచి వెలువడిన మరో మనోజ్ఞ కృతి..... రెండు వందల పేజీల ఈ పెద్ద సైజు పుస్తకంలో వైవిధ్య భరితమైన అనేక అంశాలున్నాయి. కొద్దికాలంలోనే రెండవ ముద్రణకు రావడమే దీని విలక్షణతకు గీటురాయి.

ఈ పుస్తకంలో సావిత్రి స్వీయ జ్ఞాపకాలు, సన్నిహితుల స్మృతి శకలాలు వున్నాయి. ఆమెకన్నా సీనియర్ల అనుభవాలు, సహనటీమణుల నివాళులు పొందుపర్చారు. ఆమె మరణానంతరం ఈ పదిహేనేళ్లలోనూ వివిధ సందర్భాల్లో పత్రికల్లో వెలువడిన వ్యాసాలను కూడా చేర్చారు. వీటి మధ్యలో మనోహరమైన చలన చిత్రాలలో సన్నివేశాలు, నిశ్చల చిత్రాలు, వ్యక్తిగత కుటుంబ చిత్రాలు, సభలూ సందర్భాలు వగైరాల బొమ్మలు వున్నాయి.

గుంటూరుజిల్లా చిర్రావూరులో 1937 లో జన్మించి విజయవాడలో పెరిగిన సావిత్రిని కళామూర్తిగా తీర్చి దిద్దింది పెదనాన్న వెంకట్రామయ్య చౌదరి. ఆమెను సినిమాల్లో చేర్పించేందుకై ఆయన మద్రాసు తీసుకువెళ్లినప్పుడు తొలి స్టిల్ తీసిన ఫోటోగ్రాఫర్ ఆర్.ఎన్.నాగరాజారావు విజయచిత్రలో రాసిన వ్యాసం పునర్ముద్రణతో పుస్తకం ప్రారంభమవుతుంది. ఎల్.వి.ప్రసాద్ 'సంసారం' చిత్రం కోసం ఆ స్టిల్ తీసినప్పటికీ అక్కినేని సరసన నటించేందుకు సావిత్రి భయపడటంతో అందులో నాయిక కాలేకపోయింది. తర్వాత కాలంలో కూడా ఆమె కుటుంబానికి ఆత్మీయుడుగా మెలిగిన ఆయన 80లలో ఒక చిత్రం కోసం సావిత్రి స్టిల్ తీస్తాడు. అప్పటికి ఆమె పాలిపోయి రోగగ్రస్తమై వున్న తీరుకు ఎంతగానో విచారిస్తూ ఈ ఖండిక రాశారు. తర్వాత కొన్నాళ్లకే ఆమె చనిపోయింది.

నాటకాల కాలంలోనే సావిత్రి సమకాలికుడు, ఆమెతో 'రక్తసంబంధం' వంటి అతి పెద్ద హిట్ చిత్రం తీసిన వి.మధుసూదనరావు జ్ఞాపకాలలో ఆమె తొలి జీవితంలోకి తొంగి చూడగలుగుతాము. కేవలం ప్రతిభా విశేషాలు మాత్రమే కాక నాటి సాంఘిక సాంస్కృతిక వాతావరణాన్ని కూడా ఆయన చిత్రించడం విశేషం. ఇక అప్పటి నుంచి ఆమె కలల కథానాయకుడైన అక్కినేని నాగేశ్వరరావు (ఒక చిత్ర శత దినోత్సవ సందర్భంలో ఆయనను కలుసుకోవడానికి వెళ్లి తోపులాటలో బురదగుంటలో పడిపోయిన వైనం చాలామంది రాశారు). ఆమె మరణానంతరం చెప్పిన జ్ఞాపకాలలో ఆర్ద్రత ఆవేదన చలింపచేస్తాయి. సాధారణంగా ఆమె ఆఖరి దశ గురించి అనేకమందిలో వున్న అభిప్రాయాలకు భిన్నమైన అంశాలు కూడా ఆయన రాశారు. ముఖ్యంగా ఆమెను ఎవరూ పట్టించుకోలేదన్నది నిజం కాదంటారు. గుమ్మడి వెంకటేశ్వరరావు కూడా ఆమె గురించిన జ్ఞాపకాలలో కొన్ని కొత్త విషయాలు తెలిపారు. డి.వి.నరసరాజు సావిత్రి తొలి దర్శకత్వం వహించిన 'చిన్నారి పాపలు' రచన చేయమంటే నిరాకరిస్తూ ఆమెకు ఇచ్చిన సలహా గురించి ప్రధానంగా రాశారు. అయినా ఆ చిత్రం తీసిన సావిత్రి తత్కారణంగా ఎదుర్కొన్న సమస్యలు తర్వాత ఆమె జీవితానికే శాపంగా మారాయేమోనన్న భావన వెలిబుచ్చారు. పరిశ్రమకు చెందిన మరికొందరు కూడా ఇలాంటి అభిప్రాయమే ప్రకటించడం చూస్తాం.

సావిత్రి, మీనాకుమారి, సుచిత్రాసేన్ (బెంగాలీ) ముగ్గురే భారతదేశంలో మహానటీమణులని సత్యజిత్‌రే తనతో అన్నారని మరో గొప్ప దర్శకుడు చెప్పిన ఉదంతం ఆమె ఔన్నత్యానికి మచ్చుతునక. దురదృష్టవశాత్తూ మీనాకుమారి, మధుబాల కూడా సావిత్రిలానే విషాదకరంగా కన్నుమూశారు! సావిత్రితో 'చివరకు మిగిలేది' అన్న గొప్ప చిత్రం తీసిన దర్శకుడు రామినీడు జ్ఞాపకాలు కూడా వున్నాయి. 'చివరకు మిగిలేది'లో సావిత్రి పాత్రను హిందీలో వహీదా రెహమాన్, బెంగాలీలో సుచిత్రా సేన్ పోషించారు. ఆఖరి సన్నివేశంలో ఉన్మాదావస్థలోకి చేరిన నాయిక మనస్థితిని సావిత్రి అనితర సాధ్యంగా అభినయించిన తీరును ఇప్పటికీ చెప్పుకుంటారు (ఇటీవల ఆమె వర్ధంతి రోజున మాటీవీ అక్కినేని వ్యాఖ్యానంతో ఆ మూడు సన్నివేశాల క్లిప్పింగులు పోల్చి చూపింది కూడా).

ఈ సంకలనంలో పాత్రికేయులు రాసిన వ్యాసాలు చాలా వున్నాయి. నవ్యలో వి.బాబూరావు వివిధ సందర్భాల్లో రాసినవి వాటిలో ప్రధానంగా చెప్పుకోవాలి. సావిత్రి నట జీవిత చరిత్ర, ఆటు పోట్లు అన్నిటినీ ఆయన విపులంగానూ పొందికగానూ అందించారు. ఎమ్బీఎస్ ప్రసాద్ వ్యాసం కూడా ఈ కోవకే చెందుతుంది. అలాగే సీనియర్ సినీ కాలమిస్టు

మల్లీప్రియ నాగరాజు ఆమె నటజీవితం తాలూకు వివరాలు సమగ్రంగా అందించడం చూస్తాం. మరికొంతమంది పాత్రికేయులు మద్రాసులో ఆమె చివరి రోజులను కూడా ప్రత్యక్షంగా చూసి అక్షరీకరించారు. పి.రామారావు రాసిన 'సావిత్రి కథ'లో ఆమె ఆఖరి రోజుల నరక యాతనను వర్ణిస్తారు. మధులిక 'మత్తుపాలైన మహానటి ప్రేమ'లో సావిత్రి ప్రేమను జెమినీ గణేషన్ వంచించిన తీరును రాశారు. స్వాభిమానానికి మరోరూపం సావిత్రిలో ఇమంది రామారావు ఆమె ఆఖరి దశలో కూడా వదాన్యత నిలబెట్టుకున్న ఉదాహరణలు రాశారు. బొమ్మకంటి సుబ్బారావు వ్యాసంలో ఆమె జీవితంలో వెలుగు నీడలు చిత్రిస్తూ కుటుంబ జీవితమూ పరిశ్రమలో ఎదురైన సంక్షోభాలు కలసి ఆమెను సుడిగుండంలోకి నెట్టినట్టు పేర్కొన్నారు. ఇలాంటి పత్రికా వ్యాసాలు ఇంకా కొన్ని వున్నాయి (అయితే వీటిని ఎడిట్ చేసి వుంటే పాఠకులకు సౌకర్యంగా వుండేది. అలా చేయకపోవడం వల్ల దాదాపు సగం విషయాలు పునరావృతమవుతూ వుంటాయి). ఎవరు రాసినా ఆమె అసమాన నటనా కౌశలాన్ని, విభిన్న చిత్రాలలో ప్రదర్శించిన వైవిధ్యాన్ని ప్రశంసించడమే చూస్తాం. అన్నట్టు ఆమె పారితోషికం మరీ ఎక్కువగా తీసుకోవడం గురించి అప్పట్లో వచ్చిన విమర్శలు, తనే నిర్భాగ్యురాలైన తర్వాత కూడా వున్నవి తెగనమ్మి దానధర్మాలు కొనసాగించడం వంటి ఉదంతాలు కూడా చాలా వున్నాయి. నటి లక్ష్మి అత్యంత ఆత్మీయంగా రాశారు. తమిళంలో కూడా సావిత్రి పేరు ప్రఖ్యాతులు, హిందీలో వచ్చిన అవకాశాలను ఆమె వదులుకున్న తీరు వగైరాలు చెప్పే వ్యాసాలు, చిన్న చిన్న శకలాలు ఇంకా వున్నాయి.

ఇక చెప్పుకోవలసినవి కుటుంబ సభ్యుల జ్ఞాపకాలు. సావిత్రి కథలో జెమినీని అన్యాయస్తుడుగా పరిగణించడం పరిపాటి. ఆమె ఆఖరి దశలో దయనీయంగా గడిపినప్పుడు ఆయన ఏమాత్రం సహాయపడిన, శ్రద్ధ చూపించిన దాఖలాలు లేవు. కాని ఆమె మరణానంతరం శరత్ కుమార్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూ చూస్తే మాత్రం తప్పంతా ఆమెదే అనిపించేలా వుంటుంది. ఇక ఆమె కుమార్తె విజయ చాముండేశ్వరి రాసిన వ్యాసంలో కూడా ఆ బరువైన అనుభవాల కంటే మంచి విషయాలే ఎక్కువ.

ఆఖరులో సావిత్రి వివిధ సందర్భాల్లో ఇచ్చిన ఇంటర్వ్యూలు, జ్ఞాపకాలు వున్నాయి. ఒకప్పటి వైభవోపేతమైన ఆనందప్రదమైన ఆమె జీవితానికి అవి నిదర్శనాలు. తమ కాలంలో నాటకీయత ఎక్కువని నిస్సంకోచంగా అంగీకరిస్తూనే నటన పరంగా అప్పుడున్న ప్రమాణాలు ఇప్పుడు లేవని, సాంకేతికంగా చాలా ఎదుగుదల వుందని అంటారు. అందులో తమ సంసార జీవితం గురించి కూడా అమితానందంతో రాయడం చూస్తాం. అదే వ్యక్తి తర్వాతి కాలంలో నాకు పిచ్చా అంటూ తనపై సాగుతున్న ప్రచారంపై ఆగ్రహంతో మండిపడటమూ చూస్తాం. విషాద పాత్రలను పండించడంలో తనకు తానే సాటి అనిపించుకుని అంతే విషాదకరంగా నిష్క్రమించిన సావిత్రి గురించి తెలుసుకోవడానికి ఈ పుస్తకం గొప్పగా ఉపయోగపడుతుంది. అదే సమయంలో ఆమె విషాదాంతానికి నిజంగా దారి తీసిన పరిస్థితులు శేష ప్రశ్నలుగానే మిగిలిపోతాయి. ఇందుకు బాధ్యత జీవితానిదీ, చలన చిత్ర రంగానిదీ తప్ప సంకలనకర్త రమేష్ బాబుది కాదు. సావిత్రి మీద కొండంత గౌరవాభిమానాలతో ఈ పుస్తకం అందించి ఇప్పుడు పునర్ముద్రించిన ఆయన అభినందనీయుడు. కాకపోతే సావిత్రి నుంచి శోభ, ప్రత్యూషల వరకూ(అంతర్జాతీయంగా మర్లిన్ మన్రో వంటివారు కూడా) విషాదమరణం పాలవడంపై మహిళల కోణం నుంచి లోతుగా పరిశోధించవలసిన అవసరం వుంది.

మహానటి సావిత్రి
సంకలనం: హెచ్: రమేష్‌బాబు,
వెల: 200/-, పేజీలు:208,
ప్రతులకు:చిన్నీ పబ్లికేషన్స్,
నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లా,
ప్రజాశక్తి బుక్‌హౌస్.

❊









మూలం : బరీ మై హార్ట్ ఎట్ ఉూండెడ్ నీ (డీ బ్రౌన్)
తెలుగు సేత: ముక్తవరం పార్థసారథి

అమెరికన్ డేగ

జరిగినకథ: ఆ సీజన్‌లో కియోవాలూ, కొమాంచీలు కలసి నాలుగు వేల బుషెల్స్ (అమెరికన్ల ధాన్యపు కొలమానం) మొక్క జొన్నలు పండించారు. అయిదు వేల అయిదువందల మంది ఇండియన్లకు ఇంకా అనేక వేల గుర్రాలకు అదే ఆహారం. త్వరలోనే ధాన్యం నిలువలు నిండుకున్నాయి. 1870 వసంతకాలం నాటికి జనమంతా ఆకలితో హాహాకారాలు చేశారు. ఈ బాధ చూడలేక బాల్డ్‌హెడ్ టాటమ్ వేటకు అనుమతించాడు.

(40వ భాగం)

1870లో సమ్మర్ మూన్ పండగనాడు కియోవాలు రెడ్ రివర్ వుత్తరభాగాన సన్ డాన్స్ (సూర్య నృత్యం) ఏర్పాటు చేశారు. కొమాంచీలనూ, దక్షిణ షెయెనీలనూ అతిథులుగా ఆహ్వానించారు. విందు వినోదాల తర్వాత తమతమ అనుభవాలను ఏకరువు పెట్టుకుంటూ, స్వేచ్ఛగా వేటాడవలసిన జాతి తెల్లవాళ్ల వద్ద కూలీలుగా బతుకుతున్నందుకు విచారించారు.

కొమాంచీలకు చెందిన టెన్‌బేర్స్, కియోవాలకు చెందిన కికింగ్‌బర్డ్ మాత్రం వేటకన్న వ్యవసాయమే బాగుందన్నారు. టెన్‌బేర్స్ వృద్ధుడు, అనుభవజ్ఞుడు. యవకులు, అతనికెదురు చెప్పటానికి సాహించలేదు. పైగా ఆ వయసులో అతడికి వేటాడే ఓపిక వుండకపోవచ్చునని వాళ్ళ అభిప్రాయం. కాని 'కికింగ్ బర్డ్' కేమైంది! ఒకప్పుడు గొప్ప యోధుడే. ఇప్పుడేమో తెల్లవాళ్ళ మోచేతి నీళ్ళు తాగుతూ ఆడదానిలా మాట్లాతున్నాడు.

నృత్యోత్సవం తర్వాత వేటాడటానికే, తమ భూములు లాక్కున్న టెక్సాన్‌లతో పోట్లాడటానికే బయల్దేరారు యువకులు. తెల్లవాళ్లేమో వేలకొద్దీ దున్నలను చంపుతున్నారు. అదే పని తాము చేస్తే తప్పెలా అవుతుందో అర్థం కాలేదు. పైగా యూరోపియన్లు, జంతువుల చర్మాలు మాత్రమే తీసుకుపోతున్నారు (వాటి కళేబరాలు అక్కడే కుళ్ళిపోతున్నాయి). "తెల్లవాళ్ళు ప్రకృతిని ద్వేషిస్తారు" అన్నది కియోవాలు, కొమాంచీల అభిప్రాయం. "చెట్లను నరుకుతున్నారు. పశువులను చంపుతున్నారు. ఇంకా, ఎడారిగా మారిన ఈ భూమి మాకెందుకు?" అంటూ ఓల్డ్ మాన్ ఆఫ్ ది థండర్ హాంకాక్‌తో వాపోయాడు సాటాంటా (1867లో ఫోర్ట్ లార్న్డ్ వద్ద).

సమ్మర్‌మూన్ పండగ తర్వాత, వేటకన్నా వ్యవసాయమే, మంచిదన్నందుకు కికింగ్ బర్డ్‌ను బాగా ఏడిపించారు ఇండియన్లు. ఈ పోరు భరించలేని కికింగ్ బర్డ్, తనను సతాయిస్తున్న లోన్ వూల్ఫ్, వైట్ హార్స్, సటాంక్‌లను, టెక్సన్‌ల మీద దాడికి రమ్మన్నాడు. ఇతడు సాటాంటాలాగ బలిష్టుడు కాదు. సన్నగా, బక్కపలచగా ఉంటాడు. ఇతని పూర్వీకులు 'క్రో' తెగవాళ్లు.

మొత్తం మీద, వంద మంది యోధులలో రెడ్ రివర్ దాటి టెక్సాస్‌లోని ఫోర్ట్ రిచర్డ్‌సన్‌కు కాపలా వున్న సైనికులను ఛాలెంజ్ చెయ్యటానికి ఒక పోస్టల్ (తపాలా) కోచ్ మీద దాడి చేశాడు. ప్రతిఘటించిన సైనికులను, వ్యూహాత్మకంగా, పునస్సమీకరించుకొని చికాకు పరిచాడు. మండుటెండలో ఎనిమిది గంటల యుద్ధం తర్వాత శత్రువులను పారదోలి, రిజర్వేషన్‌కు తిరిగి వచ్చాడు. నాయకుడిగా తన అర్హత నిరూపించుకున్నప్పటికీ, తరువాతి కాలంలో తెల్లవాళ్లతో సత్సంబంధాల కోసమే కృషి చేశాడు కికింగ్‌బర్డ్.

చలికాలం ప్రవేశించటంతో, సంచార తెగలన్నీ ఫోర్ట్‌సిల్ వద్ద ఏర్పరిచిన క్యాంపులకు చేరుకున్నాయి. అయినప్పటికీ అనేక వందల మంది కెయోవా, కొమాంచీ యువకులు మాత్రం నిరంతరంగా కురిసిన మంచును తట్టుకుని మైదానాల్లోనే గడిపారు. స్వేచ్ఛగా మరణిస్తాంగాని బానిసలుగా బ్రతకం". టెక్సాస్ దాడుల ఫలితంగానే యువకులు కోపగించుకున్నారని జనరల్ గ్రీర్‌సన్, బాల్డ్‌హెడ్ టాటంలకు తెలుసు. ఇండియన్లు ఎంత మానధనులో అప్పుడర్థమైంది. ఎండిన మాంసం తినటానికైనా సిద్ధపడ్డారుగాని గవర్నమెంట్ రేషన్‌ను వాళ్లంగీకరించలేదు.

కొన్నాళ్ల తర్వాత, సైనికులు తమ మీద దాడి చేయబోతున్నారని కియోవా ఆవాసాలలో వదంతులు వ్యాపించాయి. టెక్సాన్‌ల చేతిలో కుమారుడు మరణించినందుకు సటాంక్ శోకంలో మునిగిపోయాడు. మృతుని అస్తికలు తెచ్చి తన గూడారంలో ఒక వేదిక మీద పెట్టి కొడుకు బతికున్నట్లుగానే అందరికీ అతడి గురించి చెప్పాడు. తను తిన్నప్పుడల్లా, వేదిక మీద భోజనం కూడా పెట్టారు. దాహమేస్తే తాగటానికి నీళ్ళు కూడా ఏర్పాటు చేశారు.

ఏమో, ఒకనాడు లేచి పలకరిస్తాడేమో! చలి కాచుకోవటానికి నెగళ్ళు వేసినప్పుడు, మంటల్లోకి చూస్తూ, ఆ రోజు కొడుకు చెప్పిన కబుర్లు అందరికీ వినిపించాడు.

గుడారంలో, అసహనంగా పచార్లు చేస్తూ, అందరికీ ఆదేశాలు చేశాడు సాటాంటా. తమ ప్రాంతంలో పట్టాలు వేస్తున్నారనీ, త్వరలో 'ఇనుపగుర్రం' (రైలు) పరిగెత్తుతుందని తెలిసింది. ప్లాట్, స్మోకీహిల్‌లలో రైళ్ల వల్లనే వేట జంతువుల సంచారం తగ్గింది.

ఇక్కడ త్వరలో అదే పరిస్థితి వస్తుంది. సైనికాధికారులను కలిసి పట్టాలు వెయ్యొద్దని కోరాలి. ఏ సహాయమూ అక్కర్లేదు- తమ మానాన తమను బతకనిస్తే చాలు.

అయితే, బిగ్ ట్రీ మాత్రం పగతో రగలిపోయాడు. ఫోర్టును తగలబెట్టిన సైనికులందర్నీ చంపి వస్తానన్నాడు. "అవన్నీ వట్టి మాటలు. మనకంత శక్తి లేదు" అన్నాడు సటాంక్. సైనికులతో మాట్లాడి ప్రయోజనం లేదు. ఒకవేళ సైనికులందర్నీ చంపగలిగినా, కొత్త బెటాలియన్లు వస్తూనే ఉంటాయి. తెల్లవాళ్ళు 'కయోటీ'లలాంటి వాళ్ళు ఆ జాతిని నాశనం చెయ్యటం అసాధ్యం. "ఈ ప్రాంతాల్లో సెటిల్ అవుతున్న యూరోపియన్లను నిరోధించగలిగితే... రైలు మార్గాన్ని అడ్డుకుంటే అంతిమ విజయం మనదే" అన్నాడు సటాంక్.

1871 వసంత కాలంలో రెడ్ రివర్‌ను గార్డు చెయ్యమని నల్ల సైనికులను ఆదేశించాడు జనరల్ గ్రీర్‌సన్. కాని సైనికుల కళ్లుగప్పి, నది దాటి, వేట కోసం మైదానాల్లోకి ప్రవేశించిన

ఇండియన్లకు, ఎక్కడ చూసినా రాంచెస్ కంచెలు, ముళ్ల తీగలే కనిపించాయి. తమ భూమిని తెల్లవాళ్ళు ఆక్రమించుకున్నారు. తమ లాంగ్‌రేంజ్ రైఫిళ్ళతో కనిపించిన జంతువులను కాల్చటం వాళ్ళకో సరదా.

మరికొన్నాళ్లకు, కియోవాలూ, కొమాంచీలూ కలసి వేటకోసం బయల్దేరారు. రిజర్వేషన్ వదిలిపెట్టటం వాళ్ళ వుద్దేశం కాదు. దగ్గరలో ఏమైనా అడవి దున్నలు దొరుకుతాయేమోనని ఆశ. కాని అప్పటికే రెడ్ రివర్ ప్రాంతంలో రైలు మార్గం కోసం పనులు ప్రారంభమైనాయి. అంతే వేట దొరకదు. తాము మాడి చావాల్సిందే, "టెక్సన్‌లు మనను తరిమేసినట్టే మనమూ ప్రతిఘటించినవాళ్ళను తరిమేద్దాం" అని సూచించాడు మామంటి ది స్కై వాకర్. అతడో ప్రముఖ మాంత్రికుడు.

మే రెండవ వారంలో, గ్రీర్సన్ దళ నిఘాను అధిగమించి, రెడ్ రివర్ దాటి టెక్సాస్‌లోకి ప్రవేశించారు. ఇండియన్లు సాటాంటా, బిగ్ ట్రీ, సటాంక్ లాంటి వాళ్ళందరూ గొప్ప యోధులే గాని, మామంటి దివ్యదృష్టి వల్ల ఇచ్చిన సలహాకు అనుగుణంగా జరుగుతున్నదీ దాడి. అందువల్ల అతడే నాయకుడు. మే 17నాడు, రిచర్డ్‌సన్, బెల్క్‌నాప్ ఫోర్టుల మధ్య బటర్‌ఫీల్డ్ ట్రెయిల్ మీద అందరూ మోహరించాలని ఆదేశించాడు మామంటి. ఒక రాత్రీ, పగలూ అక్కడ నిరీక్షించిన తర్వాత, ఆర్మీ అంబులెన్స్ ఒకటి అటుగా వస్తూ కనిపించింది. ఇదే అదనుగా ఎటాక్ చెద్దామన్నారు యువకులు. కాని నాయకుడు అనుమతించలేదు. ఇంతకన్నా పెద్ద లక్ష్యాన్ని నాశనం చెయ్యాలని అతడి అభిప్రాయం (ఆ అంబులెన్స్‌లో ఉన్నది జనరల్ షెర్మాన్ అని ఇండియన్లకు తెలియదు. ప్రాంతీయ మిలిటరీ కేంద్రాలను ఇన్స్పెక్టు చెయ్యటానికి వచ్చాడు).

మరి కాసేపట్లో పది వ్యాగన్లున్న రైలు పొగలు కక్కుతూ వచ్చింది. సాటాంటాకు సైగ చేశాడు మామంటి. బ్యూగుల్ మోతతో ఇండియన్లు ముందుకురికారు. రైలులో వున్న వాళ్ళు ప్రతిఘటించటానికి ప్రయత్నించారు గాని ఇండియన్లతో పోలిస్తే బలహీనులే. దాడిలో ఏడుగురు తెల్లవాళ్ళు మరణించారు. మిగిలిన వాళ్లు అడవుల్లోకి పారిపోయారు. ఇండియన్లు వ్యాగన్లను లూటీ చేశారు. అయితే, రైల్లో మొక్కజొన్న, కంచరగాడిదలు తప్ప ఆయుధాలేమీ దొరకలేదు.

అయిదు రోజుల తర్వాత, పరిస్థితి సమీక్షించటానికి ఫోర్ట్‌సిల్ చేరుకున్నాడు జనరల్ షెర్మాన్. అక్కడ బాల్డ్‌హెడ్ టాటమ్‌ను పరిచయం చేశాడు గ్రీర్సన్. రిజర్వేషన్‌లోకి అనధికారికంగా బయటకెళ్లిన కియోవాలు, కొమాంచీల గురించి, సమాచారం కావాలన్నాడు షెర్మాన్. టాటం పేర్లు సేకరించే ప్రయత్నంలో ఉన్నప్పుడే, వీక్లీ రేషన్ తీసుకోవటానికి క్యాంపుల కొచ్చిన కికింగ్‌బర్డ్, సటాంక్, బిగ్ ట్రీ, లోన్‌వూల్ఫ్‌లను రైలు మీద జరిగిన దాడి గురించి ప్రశ్నించాడు టాటం.

ఆ సంఘటన జరిగినప్పుడు మామంటి నాయకుడిని అందరూ అంగీకరించినా, తెగవాళ్ళందరికీ, నాయకత్వం వహించానని


టెన్‌బేర్స్

ఇండియన్లు చూసి బిగ్గరగా నవ్వాడు షెర్మాన్. తుపాకులు కిందికి దించారు కెవల్రీ సైనికులు. జూన్ 8 (సమ్మర్ మూన్ నాడు) చేతులకు సంకెళ్ళు వేసి, రైల్లో ఎక్కించి, ముగ్గురు నాయకులనూ ఫోర్ట్ రిచర్డ్‌సన్‌కు తరలించారు. వ్యాగన్లలో వాళ్ళ పరిస్థితి పశువులకన్నా అధ్వాన్నం. మృత్యువు అనివార్యమని తెలిసి, వృద్ధ సటాంక్, "చరమ గీతం" ఆలపించాడు.

సూర్య భగవానుడా, నువ్వు శాశ్వతం, నీ వెలుగు శాశ్వతం. మాకై ట్సెంకో జాతి మాత్రం అంతరిస్తుంది. ఓ, భూ మాతా, నీకు మరణం లేదు. నేటితో కైట్సెంకోలు నీలో తలదాచుకుంటారు.

ప్రగల్భాలు పలికాడు సటాంటా. అయితే, ఆనాటి సటాంటా ప్రవర్తన గురించి అనేక సందేహాలు న్నాయి. ఎందుకతడు అలా చెప్పుకున్నాడు? దాడిని టాటం హర్షిస్తాడనుకున్నాడా? అసలు, అబద్ధం, చెప్పవలసిన అవసర మేంటి? అనుచరుల్లో పరపతి పెంచుకోవటానికి చేసిన ప్రయత్నమా? మొత్తం మీద, ఇండియన్ల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నందుకు టాటంను గట్టిగా చీవాట్లేశాడు.

"ఆయుధాలు, మందు గుండు సామాగ్రి కావాలని ఎన్నిసార్లు అడిగినా మీరు పెడచెవిన పెట్టారు. మీరు మా కనీస అవసరాలు కూడా తీర్చరు. అయినా మేం మాత్రం మీకు విధేయులుగా పడి వుండాలి. వేట మైదానాల్లో రైలు మార్గాలు వేశారు. పశువుల మందలు అంతరించాయి. మమ్మల్ని టెక్సాస్‌కు పంపి తగవులు పెట్టించారు. మూడేళ్ళ క్రితం జనరల్ కస్టర్ వచ్చి నన్నూ నా అనుయాయుల్నీ అరెస్టు చేసి అవమానించాడు. మీ నమ్మకద్రోహాన్ని ఇక సహించలేక, సటాంక్, ఈగిల్‌హార్ట్, బిగ్‌ట్రీ, బిగ్‌బో, ఫాస్ట్ బేర్డ్‌ల నాయకత్వంలో, నేనూ, వంద మంది యోధులూ కలిసి ఫోర్ట్ రిచర్డ్ సన్ వద్ద రైలును అటకాయించాం. దీనికి ప్రధాన సూత్రధారిని నేనే. దాడి పరిణామాలకు పూర్తి బాధ్యత నాదే" అంటూ వుద్రేకంగా ప్రసంగించాడు సాటాంటా.

ఈ అనూహ్య ప్రవర్తనకు ఆశ్చర్యపడ్డా, "తుపాకులు ఇచ్చే అధికారం నాకు లేదు" అన్నాడు టాటం ప్రశాంతంగా. "జనరల్ షెర్మాన్ ఫోర్ట్ సిల్‌కు వచ్చినప్పుడు మీరు స్వయంగా ఆయనకు పిటిషన్ చేసుకోవచ్చు"

కొందరు టాటం ప్రతిపాదన బాగుందన్నారు. షెర్మాన్ నయవంచకుడన్నారు. మరికొందరు ఈ చర్చ జరుగుతున్నప్పుడే రైలుదోపిడీకి తనే బాధ్యుడనని సాటాంటా అంగీకరించాడు" అంటూ గ్రీర్సన్‌కు వర్తమానం చేరింది. మరుసటి రోజే షెర్మాన్‌కు కూడా ఈ విషయ తెలిసింది. మరోవైపు, ఆయుధాలు అర్థించటానికి సాటాంటా ఒంటరిగా ఫోర్ట్‌సిల్‌చేరి షెర్మాన్ గురించి వాకబు చేశాడు". అన్ని తెగల వాళ్ళతో ఓ సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటామన్నాడు జనరల్.

ఎక్కువమంది ఇండియన్లందరూ స్వచ్ఛందంగానే వచ్చారు గాని, సటాంక్‌ను బలవంతంగా లాక్కొని రాక తప్పలేదు. పారిపోవటానికి ప్రయత్నించిన బిగ్‌ట్రీని, 'ఈగిల్ హార్ట్' నూ సైనికులు అరెస్టు చేశారు.

సాటాంటా, సటాంక్ బిగ్‌ట్రీలను హత్యానేరం కింద అదుపులోకి తీసుకున్నట్లు ప్రకటించాడు షెర్మాన్. టెక్సాస్ కోర్టులో విచారణ జరుగుతుంది.

కోపం ఆపుకోలేని సాటాంటా, కియోవా భాషలో అరుస్తూ "చావనైనా చస్తాను గాని బందీగా టెక్సాస్‌కు పోను" అంటూ పిస్టోలు కాల్చటానికి ప్రయత్నించాడు. ప్రశాంతంగా కూర్చున్న షెర్మాన్ సైగ చెయ్యటంతో పన్నెండు కిటికీలు తెరుచుకున్నాయి. కదిలితే కాల్చెయ్యటానికి సిద్ధంగా, సైనికులు తుపాకులు ఎక్కుపెట్టారు.

'మమ్మల్ని చంపొద్దు!' అంటూ అరిచాడు కికింగ్‌బర్డ్. భయపెట్టటానికి సైనికులు ఆయుధాలను క్లిక్‌మనిపించారు. అప్పుడే గుర్రం మీద ప్రవేశించాడు లోన్‌వూల్ఫ్.

ప్రమాదం పొంచి వుందని గ్రహించి, కిందికి దిగి, నడుముకు కట్టుకున్న తుపాకులను నేల మీద విసిరేశాడు. ఇంత నమ్మక ద్రోహమా! చర్చలకు ఆహ్వానించి అవమానిస్తారా! వాళ్ల వాలకం చూస్తే కదిలితే కాల్చేటట్టేవుంది. షెర్మాన్ మళ్లీ సైగ చేశాడు. ట్రిగ్గర్ నొక్కటానికి సిద్ధపడ్డారు సైనికులు.

"నో నో నో" అంటూ అరిచాడు సాటాంటా.

ఇండియనన్లు చూసి బిగ్గరగా నవ్వాడు షెర్మాన్. తుపాకులు కిందికి దించారు కెవల్రీ సైనికులు. జూన్ 8 (సమ్మర్ మూన్ నాడు) చేతులకు సంకెళ్ళు వేసి, రైల్లో ఎక్కించి, ముగ్గురు నాయకులనూ ఫోర్ట్ రిచర్డ్‌సన్‌కు తరలించారు. వ్యాగన్లలో వాళ్ళ పరిస్థితి పశువులకన్నా అధ్వాన్నం. మృత్యువు అనివార్యమని తెలిసి, వృద్ధ సటాంక్, "చరమ గీతం" ఆలపించాడు.

సూర్య భగవానుడా, నువ్వు శాశ్వతం, నీ వెలుగు శాశ్వతం. మా కైట్సెంకో జాతి మాత్రం అంతరిస్తుంది. ఓ, భూ మాతా, నీకు మరణం లేదు. నేటితో కైట్సెంకోలు నీలో తల దాచుకుంటారు.

ఇంకా వుంది....

సినిమా కబుర్లు

భలే జోడీ

చూడగానే చక్కగా అనిపిస్తే... 'చిలకా గోరింకలు'.... 'చూడముచ్చటైన జంట...' అని మెచ్చుకుంటాం. ఇలాంటి జంటలు నిజ జీవితంలో కనిపించినా... తెరపై కొన్ని కాంబినేషన్లు 'మేడ్ ఫర్ ఈచ్ అదర్' అన్నట్లు ఉంటాయి. ఈ విషయమై ఇటీవల ఓ సంస్థ జరిపిన సర్వేలో బాలీవుడ్‌కు చెందిన ఐదు జంటలు ఎంపికయ్యాయి. అయితే షారూక్ ఖాన్, కాజోల్ జంట మొదటి స్థానాన్ని ఆక్రమించడం విశేషం.



షారూక్ ఖాన్- కాజోల్

వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'బాజీగర్' మొదలు 'కరణ్ అర్జున్', 'దిల్‌వాలే దుల్హనియా లేజాయేంగే', 'కుచ్ కుచ్ హోతా హై', 'కభీ ఖుషీ కభీ ఘమ్' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద హిట్ సాధించాయి. ఈ సినిమాలు ఇద్దరినీ మంచి ఆర్టిస్టులుగా ప్రేక్షకుల ముందు నిలబెట్టాయి. ముంబయి మినర్వా సినిమా థియేటర్‌లో 'షోలే' నెలకొల్పిన ఏడేళ్ళ రికార్డును 'దిల్‌వాలే దుల్హనియా లేజాయేంగే' అధిగమించిన విషయం తెలిసిందే. ఈ సినిమాతో కాజోల్ నెంబర్‌వన్ స్థానానికి ఒక్కసారిగా ఎగబాకింది. షారూక్ ఖాన్ 'బాలీవుడ్ బాద్‌షా' అయ్యారు.

అమితాబ్ బచ్చన్- రేఖ

వీరి కాంబినేషన్‌లో చిత్రం వచ్చి రెండు దశాబ్దాలు దాటుతున్నా గతంలో కలిసి నటించిన చిత్రాలు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశాయి. 'సుహాగ్', 'ముకందర్ కా సికందర్', 'రామ్ బలరామ్', 'మిస్టర్ నట్వర్‌లాల్' వంటి చిత్రాలే ఇందుకు నిదర్శనం. వీరిద్దరూ ఒకే సంవత్సరం (1969) ఫిల్మ్ ఇండస్ట్రీలోకి వచ్చారు.

హృతిక్ రోషన్- ఐశ్వర్యారాయ్

మొదట్లో వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా తీయడానికే భయపడేవారు. కారణం వీరిద్దరి స్కిన్, కళ్ళు ఒకేలా ఉంటాయని. అలా భయపడినవారే 'ధూమ్' తర్వాత 'బెస్ట్ పెయిర్' అని ప్రశంసించారు. 'ధూమ్2' లో వీరి మధ్య నడిచిన చుంబన దృశ్యాలు అమితాబ్ అభిమానులను నొప్పించినా... సగటు ప్రేక్షకుడి ఆదరణ చూరగొన్నాయి. ఈ స్టైలిష్ నటులు 'జోధా అక్బర్' చిత్రంతో మరోసారి జత కట్టారు.

అమీర్ ఖాన్-జూహీచావ్లా

భలే క్యూట్‌గా ఉన్నారే... అనిపించేలా ఉంటుంది అమీర్, జుహీ కాంబినేషన్. ఇరువురూ కలిసి ఎక్కువ చిత్రాల్లో నటించనప్పటికీ 'ఖయామత్ సే ఖయామత్ తక్', 'హమ్ హై రహీ ప్యార్ కే', 'ఇష్క్' చిత్రాలు ప్రేక్షకుల మనస్సులో చిరకాలం గుర్తుండిపోయాయి.

ధర్మేంద్ర- హేమ మాలిని

తమ అందమైన ముఖారవిందాలతో వెండితెరకు కొత్త శోభను చేకూర్చారు. అందుకేనేమో! ఒకదాని వెంబడి మరొకటిగా విజయాలు వచ్చాయి. 'సీత ఔర్ గీత', 'నయా జమానా', 'రాజా జాని', 'షోలే'... ఇలా వరుసగా చెప్పుకుంటే పోతే సంఖ్య 20 దాటుతుంది. ఈ ఐదు జంటల్లో ధర్మేంద్ర, హేమమాలిని నిజజీవితంలో భార్యాభర్తలు. ధర్మేంద్రతో పెళ్ళి నిర్ణయాన్ని హేమమాలిని తండ్రి వ్యతిరేకించారు. ఆయన చనిపోయిన తర్వాతే ఇద్దరూ ఒకటయ్యారు. ❄

నాకు ఉద్యోగం వస్తుందా!

నేను గవర్నమెంట్ ఫ్యాక్టరీలో 2003వ సంవత్సరంలో అప్రెంటిస్ చేస్తుండగా ఒక కంటికి ఇనుప చువ్వ గుచ్చుకొని చూపు పోయింది. గవర్నమెంటు డాక్టర్లు పూర్తిగా గుడ్డివాడిగా సర్టి ఫికెట్ ఇచ్చారు. అప్పుడు కంటి హాస్పిటల్ ఖర్చుకి 37 వేలు ఇచ్చింది ఫ్యాక్టరీ యాజమాన్యం. అప్రెంటిస్ మధ్యలో కన్ను దెబ్బతిన్నందున నన్ను ఆర్.ఐ.సి.సి క్లాసెస్‌కి పంపించలేదు. పైగా ఫ్యాక్టరీలో హాజరు సరిపోలేదని చెప్పి మరో నెల పని చేయించారు. తిరిగి నన్ను ఆర్.ఐ.సి.సి క్లాసులకు పంపించారు. 2004 నాటికి నాకు రెండు సార్లు ఎగ్జామ్స్ రాసే అవకాశం పోయింది. నేను క్లాసులు అయిపోగానే మూడు సార్లు ఎగ్జామ్స్ రాశాను. ఒక సబ్జెక్టు మిగిలింది. ఐదు సార్లు మాత్రమే ఎగ్జామ్స్ రాయాలన్నారు. ఫీజు కట్టించుకోలేదు. నేను ఆర్.ఐ.సి.సి క్లాస్‌కు వెళ్ళి అడిగితే 'ఈ ఆర్.ఐ.సి.సి క్లాసెస్‌తో సంబంధం లేదు. ఒక కన్ను బ్లైండ్ సర్టిఫికెట్ ఉంది. కాబట్టి వెళ్ళి అక్కడే ఫ్యాక్టరీలో ఒక లైట్ జాబ్ ఇవ్వమని అడుగు' అని చెప్పారు. ఫ్యాక్టరీకి వెళితే 'నీవు ఎగ్జామ్స్ పాస్ అయి సర్టిఫికెట్స్ తీసుకొని రా. నీకు లైట్ జాబ్ ఇస్తాం' అంటున్నారు. ఇలా చాలా సార్లుగా నన్ను తిప్పుకొంటున్నారు. నాకు ఏమి చేయాలో అర్థం కావటం లేదు. మాది నిరుపేద కుటుంబం. దయచేసి సలహా ఇవ్వగలరు.

పి. వీరయ్య, విజయవాడ.

మీకు కంపెనీ వారు ఖర్చులకి 37,000/- ఇచ్చారన్నారు. అది కంపెనీ వారు ఖర్చులకు ఇచ్చారా, లేదా నష్టపరిహారంగా ఇచ్చారా. వారు మీ వద్ద ఎటువంటి పత్రాలపై సంతకాలు పెట్టించుకున్నారో రాయలేదు. నష్ట పరిహారంగా ఇస్తే వారిని మళ్లీ అడగజాలరు. ఖర్చుకి మాత్రమే ఇస్తే వారిచ్చిన డబ్బులు ఖర్చయితే నష్ట పరిహారంగా గాని, ఇంకొంత మొత్తం పొందవచ్చు. లేదా వారి కంపెనీలోనే ఏదైనా ఉద్యోగం అడగవచ్చు. ఆ కంపెనీ వారిదే కావున అంగవైకల్యం వల్ల మీరు పాస్ కాలేదని వారికి అర్జీ పెట్టండి. అది హక్కు కాదుగాని వారి బాధ్యతగా ఏదైనా భృతి ఉద్యోగం వారే ఇవ్వాలి. ఏ పరీక్షలైనా మీరు నియమిత సమయంలో ఖచ్చితంగా పాస్ కావాలి. లేనట్లయితే అవకాశం ఉందో లేదో! కాలేజీ యాజమాన్యానికి, ఐటిఐ బోర్డు వారికి జరిగిన విషయం చెప్పి మీరు కోల్పోయిన రెండు పర్యాయాల అవకాశం కల్పించమని కోరవచ్చు. అలా కల్పించనట్లయితే హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసి అవకాశం కోసం ప్రయత్నిం చవచ్చు. ❄



జి. ఎల్. నరసింహారావు
హైకోర్టున్యాయవాది, 9848994240

బాదం ఖీర్

కావలసిన పదార్థాలు

పాలు- రెండు శేర్లు, బాదం గింజలు- 1/4 కిలో, జీడి పప్పు - వంద గ్రాములు, పిస్తా పప్పు- కొద్దిగా, మిఠాయి రంగు-1/4 టీ స్పూను, పంచదార-చారెడు జీడిపప్పు- 50 గ్రా॥, బాదం యెసెన్సు - 1 స్పూను

తయారు చేసే విధానం

గిన్నెలో పాలు పోసి బాగా కాచి పెట్టుకోవాలి. బాదం పప్పు కాస్త నానబెట్టి పొట్టు తీసి జీడిపప్పుతో కలిపి నూక నూకగా రుబ్బుకోవాలి. పాలు చల్లారిన తరువాత కుంకుమ పువ్వు, యెసెన్సు, మిఠాయి రంగు కలపాలి. పిస్తా పప్పులను నేతిలో వేయించి అందులో వేయాలి. పంచదార, వెనీలా, యాలకుల పొడి వేసి అన్నీ బాగా కలిపి దించుకోవాలి. చల్లారిన తరువాత ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. చల్లగా తింటే చాలా బావుంటుంది.





చికెన్ స్ట్యూ

కావలసిన పదార్థాలు

చికెన్ - 1 కిలో (ఎనిమిది ముక్కలుగా కోసుకోవాలి), చికెన్ లివర్- 1/4 కిలో టొమేటో-2 (ముక్కలుగా తరిగినవి) , క్యారెట్లు - 2 (నిలువుగా తరగాలి) ఉల్లిపాయలు-4 (ముద్దగా నూరుకోవాలి), అల్లం వెల్లుల్లి- ఒక పెద్ద స్పూన్ (నూరిన ముద్ద), కార్న్ ఫ్లోర్- 1 టేబుల్ స్పూన్, పాలు - 1/2 కప్పు, వేయించిన జీడిపప్పు -1/4 కప్పు, వెన్న - 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు, మిరియాల పొడి -రుచికి తగినంత పచ్చిమిర్చి- 3 (ముద్దగా నూరుకోవాలి)

తయారు చేసే విధానం

కళాయిలో వెన్న కరిగించి, అల్లం, వెల్లుల్లి ముద్దను, పచ్చిమిర్చి, ముద్దను, ఉల్లి ముక్కలను వేసి దోరగా వేపాలి. చికెన్ ముక్కలు, టొమేటో ముక్కలు అందులో కలిపి రెండు కప్పుల వేడి నీటిని దానికి చేర్చాలి. మూత పెట్టి, మధ్యరకం మంట మీద పూర్తిగా ఉడికేవరకూ ఉంచండి. మూతతీసి, శుభ్రం చేసి ఉంచిన చికెన్ లివర్ ముక్కలనూ కూరగాయ ముక్కలను అందులో వేయండి. ఉప్పు, మిరియాల పొడి చల్లండి. పాలల్లో కార్న్‌ఫ్లోర్‌ను కలిపి ఆ మిశ్రమాన్ని పాత్రలోని వంటకంలో కలపండి. ఇప్పుడు బాగా ఉడకనివ్వండి. చక్కగా ఉడికిన తరువాత వేయించిన జీడిపప్పు చల్లి, వేడిగా వడ్డించండి. నూనె లేనందువలన తేలికగా జీర్ణమయ్యే రుచికరమైన వంట.

వెజిటబుల్ బర్గర్

కావలసిన పదార్థాలు

ఉడికించిన ఆలు- 1 కప్పు, బర్గర్లు- 2, మైదా- 1/2 కప్పు, ఉడికించిన క్యాబేజీ- 1/2 కప్పు, గాజర్ ఉడికించినది- 1/2 కప్పు, బీన్స్ ఉడికించినవి- 1/2 కప్పు, ఉల్లి తరుగు- 1 కప్పు, కారం- 1/2 టీ స్పూన్, గరమ్ మసాలా- 1/2 టీ స్పూన్పచ్చి మిర్చి తరుగు- 1 టీ స్పూన్, కొత్తిమీర తరుగు- 2 టీ స్పూన్లుఉప్పు - తగినంత, టొమేటో సాస్- తగినంత, వైట్ సాస్- 1 కప్పు

తయారు చేసే విధానం

రెండు టీ స్పూన్ల వెన్న వేడి చేసి, దానిలో 1/2 కప్పు మైదా వేసి లైట్‌గా వేయించాలి. 1 కప్పు పాలు పోసి ఉడికించుకోవాలి. దానిలో తగినంత ఉప్పు, ఉడికించిన వెజిటబుల్స్, కారం, మసాలా కలిపి వైట్ సాస్ చేయాలి. బర్గర్‌ను మధ్యకు సైడ్ నుండి కట్ చేసి రెండు భాగాలుగా చేసుకోవాలి. వాటిపై టొమేటో సాస్ రాసి వెజిటబుల్ మిశ్రమాన్ని కొత్తిమీర తరుగును పెట్టాలి. బర్గర్‌ను రెండు భాగాలుగా ఒకదానిపై ఒకటి పెట్టాలి. మధ్యలో మిశ్రమం పెట్టి ఒక ప్యాన్‌లో మూత పెట్టి రెండు నిమిషాలు వేడిచేసి తీసి లేదా ఓవెన్‌లో బేక్ చేసి తీశాక వడ్డించాలి.



క్యాబేజీ మంచూరియా

కావలసిన పదార్థాలు

క్యాబేజీ తరుగు-రెండు కప్పులు, కార్న్ ఫ్లోర్-1/2 కప్పు, ఉప్పు-తగినంత, అల్లం వెల్లుల్లి పేస్ట్-1 టీ స్పూన్, పచ్చిమిర్చితరుగు-రెండు టీ స్పూన్లు, చల్లని పాలు-పిండి కలపటానికి తగినన్ని

మసాలాకు కావలసిన పదార్థాలు: ఉల్లి తరుగు-1 కప్పు, పచ్చిమిర్చి తరుగు-2 టీ సూన్లు, సోయా సాస్-1 టీ స్పూన్, టొమేటో సాస్-1/4 కప్పు, ఉప్పు-తగినంత నూనె- 4 టీసూన్లు

తయారు చేసే విధానం

క్యాబేజీ తరుగు, కార్న్ ఫ్లోర్, ఉప్పు, అల్లం వెల్లుల్లి పేస్ట్, పచ్చిమిర్చి, చల్లని పాలు తగినన్ని పోసి పిండిని కలుపుకోవాలి. పొడవు స్పూన్‌తో తీసుకొని పిండిని నూనెలో వేసి గోల్డెన్ బ్రౌన్ కలర్‌లో వేయించి తీయాలి. బాండీలో కొంచెం నూనె వేసి వేడి చేసి ఉల్లి తరుగు, పచ్చిమిర్చి చీలికలు, ఉప్పు, సోయా సాస్, టొమేటా సాస్, వేయించిన క్యాబేజీ బాల్స్‌ను వేసి కలిపి వేడిగా నూడుల్స్‌తో సర్వ్ చేయాలి.

a	n	c	h	o	r	s	e	m	s
e	d	l	s	g	o	c	x	s	o
s	r	o	a	e	p	a	s	e	c
t	e	l	i	f	e	b	o	a	t
e	f	t	l	p	e	f	k	g	s
o	u	y	o	m	a	s	t	u	i
r	n	g	r	j	t	v	m	l	t
a	n	p	o	r	t	h	o	l	e
y	e	e	j	l	p	v	e	t	a
t	l	y	g	l	w	a	v	e	s

ఎక్కడ దాక్కున్నాయబ్బా...

నేస్తాలూ! మీకు ఇవాళ ఒక పరీక్ష పెడుతున్నాం. అదేంటో అనుకోకండి. పై బాక్సులో బోలెడన్ని అక్షరాలు వున్నాయికదా. అందులో సరిగ్గా పది పదాలు దాక్కున్నాయి. ఇవన్నీ సముద్రానికి సంబంధించినవే. మీరు చకచకా వాటిని అడ్డంగానో...నిలువుగానో...క్రాస్‌గానో కనిపెట్టి సున్నా చుట్టాలి. మరి ఇంకెందుకు ఆలస్యం. పెన్నో, పెన్సిలో తీసుకోండీ...

నేస్తాన్ని చేరేదెలా

టింకూవాళ్లు ముద్దులొలికే కుక్కపిల్లను పెంచుకుంటున్నారు. ఓసారి అది దారి తప్పి పోయింది. టింకూ కుక్కపిల్లను చేరుకునేదెలాగో చెప్పాల్సింది మీరే.





వరుసక్రమంలో అమర్చండి

హాయ్... బంటీ వాళ్ల ఇంట్లో చక్కటి పూల కుండీ వుంది. అది ఓసారి చెయ్యిజారి కిందపడిపోయింది. ఇంతకీ ఏ వరుసలో పెడితే చక్కటి పూలకుండీ కనిపిస్తుంది? అంకెలు వేసేయండే.

జవాబు: 4,1,5,3,2

చెట్టు గియ్యగలరా!

పిడుగులూ...మీకు చెట్టు బొమ్మ గియ్యడం వచ్చా? రాదా! బాధ పడకండర్రా! ఎంచక్కా ...మేం చెప్పిన క్రమంలో వేసి నేర్చుకోండే.



నిలయం

ఏ చెట్టు!



టింకూ గాడికి చెట్లన్నా... పూలన్నా... కాయలన్నా బోలెడంత ఇష్టం. ఇంతకీ వాడు పట్టుకున్నది ఏ చెట్టునో చెప్పకోండి చూద్దాం. అది తెలియాలంటే... ఆంగ్ల అక్షరం 'ఎ' దగ్గర నుంచి 'జడ్' వరకు చుక్కలు కలపండి.

z	m	z	o	n	z	z	d	a	y	z
t	z	u	e	s	z	d	z	a	y	
z	w	e	d	z	n	e	s	d	a	y
t	h	z	u	r	s	d	a	z	y	
z	z	f	r	i	z	d	a	z	y	z
s	z	a	t	u	r	d	z	a	y	
z	s	z	u	n	z	d	a	z	z	y

ఏడు రోజులు

పిల్లలూ! మీకు వారాలంటే చాలా ఇష్టం కదూ. అందులోనూ ఆదివారం అంటే మరీ ఇష్టం. ఔనా. ఇదిగో ఈ బాక్సులో ఏడు రోజుల స్పెల్లింగులూ వున్నాయి. కాకపోతే వాటి మధ్యలో 'జడ్' వుంది. మీరేం చేయాలంటే కరెక్టు స్పెల్లింగుకు మధ్యలో వున్న ఆ అక్షరాన్ని కొట్టేయాలి. అప్పడు ఏడు రోజుల స్పెల్లింగులు చక్కగా కనిపిస్తాయి. ఓకేగా.

చిన్నారి చిత్రకారులు



సయ్యద్ నాగిన్,
9వ తరగతి,
బి.వి.ఆర్. జడ్.పి
హెచ్. స్కూల్,
పత్తిపాడు,
గుంటూరు.

బి. మధు,
4వ తరగతి,
గౌతమ్ మోడల్,
స్కూల్,
అమీర్‌పేట్.



బరిగెల నాగరాజు,
7వ తరగతి,
ప్రాథమికోన్నత
పాఠశాల,
పులిగిల్ల,
పరకాల,
వరంగల్.



కె. అనిత,
10వ తరగతి,
మధు
విద్యాలయం,
వైరా.

డా॥ జె.పి. వైద్య

ప్రకాశ్ ఆమ్టే విచిత్ర విశ్వం
'హేమలకసా'



పులితో ప్రకాశ్

జీవితం సబ్బు నీళ్ల లాంటిది. అట్టడుగున మురికి, దాని ఎగువగా నీరు.. ఇంకా ఎగువగా క్షణభంగురమైన బుడగలు. బుద్బుదప్రాయమైన బుడగలాంటి జీవిత కాలంలోనూ అద్భుతమైన చమత్కారాలు జరిగిపోతుంటాయి.

"బాల్యం బంగారు గని.... యవ్వనం పొంగే ఝురి... వార్ధక్యం ముసిరే నిశి కాక మరేమిటి జీవితం?"

వీటన్నింటికి అతీతంగా 'మహామానవుడిలా' మానవతతో చిరస్మరణీయుడై కాల గర్భంలో కలిసిపోయిన గాంధేయ వాది, కుష్టు వ్యాధిగ్రస్తుల పాలిట ఆపద్బాంధవుడై అమరుడైన మహ నీయుడు 'మురళీధర్ దేవిదాస్ ఆమ్టే'. 'వరోరా' (మహారాష్ట్ర) దగ్గరి 'ఆనంద్ వన్'లో మూకబధిరులకూ, కుష్టు వ్యాధిగ్రస్తులకూ, అపంగులకూ, సమాజం నిర్దయగా గాలికొదిలేసిన చిన్నారి అభాగ్యులకూ, అలసిన జీవిత సంధ్యారాగంలో ఏకాకులైన వృద్ధులకూ ఆయన 'బాబా ఆమ్టే' యావత్ప్రపంచంలో ఆదరణ పొందిన తపస్వి. 94 సంవత్సరాల పండు వయస్సులో 'బ్లడ్ క్యాన్సర్'తో ఆయన ఈ నెల తొమ్మిదిన కన్ను మూశారు. ఆయన సృష్టించింది ఒక అద్భుతమైన చరిత్ర. ఆయనకు ఇద్దరబ్బాయిలూ... ఇద్దరు కోడళ్ళూ...! అందరూ డాక్టర్లే! పెద్దబ్బాయి డా. వికాస్ ఆమ్టే 'ఆనందవన్'తో పాటు, డజన్ల కొద్ది 'లోక బిరాదరీ ప్రకల్ప్'- ప్రజారంజకమైన బహుళార్థ సాధకాలకు ఆలవాలమైన 'ప్రాజెక్ట్'లను పర్యవేక్షిస్తూ 'మరో చరిత్ర'ను సృష్టించారు. చిన్నబ్బాయి డా. ప్రకాశ్ ఆమ్టే ఎందులోనూ వెనక పడలేదు. తల్లిదండ్రులూ, పెద్దన్నయ్య నడిచిన గాంధేయ మార్గం'లోనే నడక సాగిస్తూ ఆయన సృష్టించిన చరిత్ర ఇంకా అద్భుతమైనది.

'ఇలా ఉందయ్యా బాబూ అక్కడి జీవితం.. కథా... కమామీషూ'... అని ఒకరు చెప్తే ఎవరూ సులువుగా నమ్మరు. అలీ బాబా, అల్లాఉద్దీన్ అద్భుత దీపం, కాశీ మజలీ కథల కన్నా చిన్నబ్బాయి 'ప్రకాశ్' జీవిత కథ రమ్యమైంది. ఆశ్చర్యకరమైంది. 'రొమాంటిసిజమ్'తో పాటు 'అడ్వెంచరిజమ్' నిండి ఉన్న కథ అది. రోమాలు నిక్క బొడిచేంతటి నమ్మశక్యం కాని కథ. ఎప్పుడో పాతికేళ్ళ క్రితం బాబా ఆమ్టే 'ఆనంద్‌వన్' గురించి విని 'ఆఁ!-'అరేఁ!' -'ఓహో! అని ఆశ్చర్యపోయిన మా లాంటి వందల వేల జనం వాళ్ళకు చిరకాలపు అనుంగు స్నేహితులం కావటం అదృష్టమేమో అన్పిస్తుంది. అంతకన్నా ఎన్నో రెట్ల 'థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్' డా॥ ప్రకాశ్ అమ్టే పరిచయం. 'తాజ్‌మహల్' గురించి

చిన్నప్పటి నుంచి చదివీ, చదివీ చిత్రాలు చూసీ చూసీ తీరా 'ఆగ్రా' వెళ్ళి 'తాజ్'ను చూసి 'ఓస్! ఇంతేనా!!' అని ఆశ్చర్యాన్ని 'ఆవులింత'గా మార్చే అభిమాను లను ఎందరినో చూశాం. కాని, డా॥ ప్రకాశ్ ఆమ్టే గురించి విని, పరిచయం అయిన తర్వాత అభిమానించడం, ఆరాధించడం కన్నా 'బాప్‌రే!' అని ఆశ్చర్యపోవటం తథ్యం. ఎన్ని సార్లు కలిసినా- ప్రతిసారి కొత్త వింత అనుభవాలు. కొత్త ముచ్చట్లు.

'జాగ్రత్త బాబూ! ఆయన మితభాషి....! పలుకే బంగారమాయెరా బాపతు!' అని ఎంత మంది ముందస్తు వార్నింగ్ లిచ్చినా 'జానేదో!' అనే బాపతుగాళ్ళు కూడా ఆయనతో మొట్ట మొదటి 'భేటీ'కే పులకించి పోయి, ఆయన 'ప్రేమ'లో పడ్డారన్నది వాస్తవం. 'ఓస్! ఇంతేనా!!' అనుకునే వాళ్ళు నిజంగా 'వింత పశువులే'!

పరవశింపచేసే ప్రకృతి అందాలు

'ఆదిలాబాద్' ఆంధ్రప్రదేశ్ తల మానికంగా ఉన్న అందాల హరిత వనాల జిల్లా... జన జాతీయుల ప్రత్యేకతతో 'వెనుక పడ్డోళ్ళు' అని 'స్టాంప్' అంటించుకున్న జిల్లా...

హైదరాబాద్ నుండి జాతీయ మహామార్గం నెం 7 మీద 300 కి.మీ దూరంలో ఉంది ఆదిలాబాద్. మూడు వైపులా అంటే ఉత్తరాదిన, తూర్పు, పడమరల్లో మహారాష్ట్ర జిల్లాలు చుట్టు ముట్టి ఉంటాయి. వాయవ్య దిశలో - 'చంద్రపూర్', 'గడ్‌చిరోలీ' జిల్లాలుంటాయి.

దాదాపు 125 కి.మీ దూరంలో 'బల్లార్‌షా' ఉంది. గోండుల ఆరాధ్య దేవతల భూమి అది. దగ్గరే 'చంద్రపూర్'! అక్కడి 'మహాలక్ష్మి' ఆలయం చాలా ప్రసిద్ధమైంది. నగరం చుట్టూ రాళ్ళ కట్టడం కోట... నాలుగు పెద్ద ప్రవేశద్వారాలూ.... లెక్కలేనన్ని బురుజులు. చంద్రపూర్ 'నల్లబంగారం' (బొగ్గు) నగరి. 'బల్లార్‌షా' నే 'బల్లార్ పూర్' అంటారు. అది పేపరుమిల్స్ నగరి. అక్కడి నుండి 112 కి.మీ దూరంలో తూర్పు దిశలో దట్టమైన అడవుల్లో 'ఆలాపల్లి' అనే చిన్న కుగ్రామం. దాదాపు 100 సంవత్సరాల వయసున్న ఆద్యంతం బ్రిటిష్ ప్రసాదపు అందాలు సంతరించుకున్న 'గెస్ట్‌హౌస్' ఉంది. అక్కడి విశాలమైన ఎత్తైన గోడల మీద (ఆ ప్రాంతం వాళ్ళవి కాకున్నా) ఆదివాసీ చిత్రాల పెయింటింగ్స్‌తో పాటు కొన్ని గంటలు కన్పిస్తాయి.

ఆంగ్లేయుల కాలంలో చిక్కటి చీకట్లు ముసురుకున్న - చీమలు దూరని చిట్టడవులూ, కాకులు దూరని కారడవుల లోతుల్లోంచి లావాటి చెట్లను లాక్కొచ్చిన ఏనుగుల మెడలో 'టింగ్... టింగ్' మని లహరులు రేపిన 'గంటలు' అవి. అలనాడు వందల టన్నుల బరువున్న లావాటి దుంగలను గమ్యానికి చేర్చిన ఆ ఏనుగులైతే లేవు. వాటి మెడలోని గంటలు జ్ఞాపకాల రూపంలో నిలిచి ఉన్నాయి.

'సురేంద్రగజ్'-'సర్దార్'-'గోవర్ధన్'-'మాస్తిక్'-'ముక్తమాల' - 'బిసన్‌కలీ' - 'రామ్‌కలీ'-'అనార్‌కలీ' .... ఇవి చనిపోయిన గజరాజుల పేర్లు. 'ఆలాపల్లి' నుండి ఇంకా చిక్కటి అడవుల్లో పాము శరీరపు అర్ధవలయాల్లా సాగే 'వంపుల' ఒయ్యారాల హరిత వనాల బాటలో 62 కి.మీ దూరంలో ఉంది 'భామ్‌రాగడ్'...!

మన కథానాయకుడు డా॥ ప్రకాశ్ ఆమ్టే నిర్మించిన విచిత్ర నగరి 'హేమల్ కసా లోక్ బిరాదరీ ప్రకల్ప్' చుట్టూరా ఆకాశంతో ముచ్చట్లు పెట్టుకునే ఎత్తైన మహావృక్షాలే!

చిటారు కొమ్మల చివర్లో ఆకులు... ఆకాశం అంచుల్లో విహరించే తెల్ల మబ్బుల చెవుల్లో గుసగుసల భాషలో చెప్తుంటాయి కాబోలు- 'అగో! చూశినా....! ఇంకొందరు పిసోళ్ళు వస్తున్రు మన పిసపిస డాక్టర్ను కలుస్తందుకు'... అని!

అక్కడొకటీ, ఇక్కడొకటీ లాగా విసిరేసి పారేసినట్టున్న గుడిసెల మధ్య అందంగా పొందిగ్గా, ఠీవిగా నిలిచి ఉన్న బంగళాలు... దూరంగా 'బోర్‌వెల్' మీద నీళ్ళ కోసం నిలబడ్డ 'జన జాతీయ గోండుల' అమ్మాయిలు కిసుక్కున నవ్వుతూ 'గుడగుడా' చెప్పుకుంటారు.

-'మల్ల వచ్చినట్టున్రు సిటీవోళ్ళు...' అంటూ సిగ్గులు పోతుంటారు . పైన విశాల మైన నీలా కాశం.... కింద నలుపూ, ఎరుపూ మట్టిలోంచి ఆకాశంవైపు దూసుకుపోయిన హరితవృక్షాలూ ఎడమవైపు పెద్ద వసారా ఉన్న, 'ఆదివాసీయుల' దవా ఖానా! ప్రపంచంలో కనీ, వినీ ఎరుగని, ఏ మాత్రం ఊహించలేని 'హాస్పిటల్ వార్డ్స్', పెద్ద విశాలమైన పాక...! మూలకో మట్టి పొయ్యి....! రెండు మూడు సొట్టలు పడ్డ అల్యూమినియం పాత్రలు...! పిడికెడు ఎండు పుల్లలు...! ఎండు కర్రలకు కరువులేదు. నాలుగడు గులేస్తే అడవి. అడవి నిండా కర్రలే....! పొయ్యి ఎక్కనే 'కుక్కి



ఆత్మీయ ఆతిథ్యం

ఆ పూట వారి అతిథుల సంఖ్య 150 పైగా ఉంది. వచ్చిన వాళ్లందరూ విస్ఫారిత నేత్రాలతో చిరుతల్నీ, పాములతో ఆడుకునే 'అర్ణవ్'ను చూస్తూ ఉండి పోయిన వాళ్లే!

ఆధునిక విశ్వానికి 'హల్లో' చెప్పే మనలాంటి సిటీ జనులకు ఇద్దరో - ముగ్గురో అతిథులొస్తేనే ఏం చెప్పి వదిలించుకుందామా అన్న ఐడియాలకోసం సతమతమయ్యే ఈ 'ఆధునిక యుగం'లో 150 మందికి ఆత్మీయంగా 'ఆతిథ్య'మిచ్చే డా॥ దంపతులనేమనాలి?

పిడికెడు వేరుసెనక్కాయలను తీసుకొని- ఒక్కొక్క కుక్కకు ఓక్కో సెనక్కాయ తినిపించి 'క్రమశిక్షణ' నేర్పే మిత్రుడిని ఏమని అభినందించాలి!

-'చోకో-చిల్లీ- సిండరెల్లా- జెనిఫర్-స్టెల్లా-స్టీవ్-జాకీ -సోనీ...! ఏం పేర్లండీ బాబూ!

అన్నీ బ్రిటిష్ క్లబ్ కుక్కలా' అని ప్రశ్నిస్తే - ముసి ముసి నవ్వులతో జవాబు వస్తుంది.

- 'ఊ! కాని, అవి తింటున్నది శుద్ధ భారతీయ శాకాహారం అన్నది మరచిపోకండి'... ! అని. చిరుతపులి నోట్లో చేతులుంచి ఆప్యాయంగా పిడిగుద్దులు గుద్ది పలకరించే వాళ్ళూ, మొసలి నోట్లో కప్పలను పడేస్తూ 'ఇంకా చాల్లే భోజనం' అని నిమిరేవాళ్ళూ, కళ్ళు పీక్కుపోయి పొట్ట ఉబ్బిన 'పేద' పేషేంట్లను ఆత్మీయంగా పలకరించే ఆధునిక యుగంలోని 'చమత్కారాన్ని' - అరుదైన మిత్రులను -అంతే ఆత్మీయంగా పలకరించడానికి కావాల్సింది కాస్తంత మానవత, ప్రకృతి ప్రేమ, జంతు ప్రేమ...ఆఁ పిడికెడు వేరుసెనక్కాయలు...!

ఆ మాత్రం 'ధైర్యం'(!) చేయలేని వాళ్ళు నిజంగా ఆధునిక 'వింత మనుష్యులే'!



మంచం'...!

దాని మీద అసలు రంగు ఏమిటో కనుక్కోలేని చిరుగుల గుడ్డలు.

'పేషెంట్' మంచం మీద ఉండడు.

పాక బయట ఏ చెట్టు కిందో, రాతిని తలగడ చేసుకొని, నేల తల్లి పరుపు మీద హాయిగా(!) పవళించి ఉంటాడు.

'అచ్ఛాదన' పేర్న చిన్న గుడ్డ పీలికలు.. అదీ నడుము చుట్టే!

మిగతా శరీరం ప్రకృతి పరమే!

'హేమలకసా' పుట్టిందిలా...

35 సంవత్సరాల క్రితం 'హేమలకసా' చేరుకోవడానికి త్రోవల్లేవు... విద్యుత్తు లేదు....కరెంటు పోల్స్ లేవు... టెలిఫోన్ లేదు. ఏ వసతులూ లేవు. బాబా ఆమ్టే చిన్నబ్బాయి డా॥ ప్రకాశ్‌ను పరీక్షించడానికో ఏమో అడిగారు.

-"మాడియా గోండులు దాదాపు అడవి జంతువుల సభ్యత, సంస్కారం ఉన్న ఆటవికులు. వాళ్ళ లేటెస్ట్ ఫ్యాషన్ నడుముకు ముందూ, వెనక రెండు పెద్ద ఆకులు... ఆకలేస్తే చీమలను ఏరుకొని తింటారు. తాగడంలో వస్తాదులూ..... నాగరికతకు మైళ్ళ దూరంలో ఉన్నారు. రాజకీయాల్లో మునిగి తేలే 'పెద్దోళ్ళు' వాళ్ళ గురించి పట్టించుకోరు. డైలాగులు తప్ప ఏమీ రాలదక్కడ. ఒకవైపు కార్పొరేట్ ఆసుపత్రులూ, కార్ల మేడలూ, సభ్య సమాజం పేర్న 'నంగా తమాషా'! మరో వైపు మహా అమాయకులు, అనాగరికులూ, దుర్భర జీవితం గుడుపుతున్న కటిక దరిద్రులు, ఆకలేస్తే బాణాలతో, రాళ్ళతో ఏ కుందేలునో, జింకనో చంపుకొని తింటారు. ఏం దొరక్కపోతే చీమల్నీ, ఎలుకల్నీ వదిలిపెట్టరు. రోగాలు అస్తమానం వాళ్ళని అంటి పెట్టుకొని ఉంటాయి. వాళ్ళ కోసం ఏమైనా చేద్దాం అని ఉంది!"

డా॥ ప్రకాశ్ ఆమ్టే నవయువకుడు. ఒక్క క్షణం

కుమారునితో డాక్టర్ ప్రకాశ్, మందాకిని

దీర్ఘంగా ఆలోచించాడు. అప్పటికే అతడు ఎం.ఎస్ సర్జరీ చదువుతున్నాడు. డా॥ మందాకినిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. ఆవిడ ప్రభుత్వాసుపత్రిలో 'అనెస్థటిస్ట్'. పూర్తిగా సిటీ జీవితానికి అలవాటు పడ్డ నవనాగరికురాలు.

కొత్త దంపతులు 'హనీమూన్' కోసం ఏ కాశ్మీరో, స్విట్జర్లాండో కోరుకోలేదు. స్వేచ్ఛగా, స్వచ్ఛందంగా 'ఆనంద్‌వన్'లో కొలువున్న కొందరు కుష్టువ్యాధి ముక్తులను రెండు మూటల్లో 'సంసారాన్ని' కూడగట్టుకొని 'హేమలకసా' చేరుకున్నారు.

అరిచేతులు గీరుకుపోయేలా, ఒళ్ళంతా కందిపోయేలా అష్టకష్టాలు పడి రెండు గుడిసెలు కట్టుకున్నారు. ఒకటి వాళ్ళ స్వప్నాల మందిరం...'నివాస గృహం'. ఇంకోటి ఫైవ్‌స్టార్ కాని పూరి గుడిసెల హాస్పిటల్!

కొన్నాళ్ళు 'పేషెంట్స్' కనుచూపుమేర చూసినా అగుపడకుండా అడవుల్లోకి పారిపోయారు. "చాకాట్‌సిల్లే...!! "చాకాట్‌సిల్లే...!!" (ఇదేం గొడవరా బాబూ! బాగాలేదూ!)

అంటూ అడవుల్లోకి జారుకునే పేషెంట్లను చూసి 'ఆమ్టే' దంపతులు ఖంగు



'హేమలకసా'



నిజంగా విచిత్రవిశ్వమే

అందుకే నమ్మలేని సత్యాలను ప్రత్యక్షంగా తిలకించే 'జంతుప్రియులూ'- అడవి అందాలను చూసి పులకించే 'జంతు మిత్రులూ' ఒకసారి ఓపిక చేసుకొని 'హేమలకసా' అడవుల్లోని డా॥ ప్రకాశ్ ఆమ్టే - డా॥ మందాకినీ ఆమ్టే - డా॥ దిగంత్ ఆమ్టే - 'అర్ణవ్' - డా॥ అనఘా ఆమ్టే (అర్ణవ్ తల్లి)- అనికేత్ ఆమ్టే - ఆర్తీ ఆమ్టే - ల 'విచిత్ర విశ్వా'న్ని చూసి తరించండి.

ప్రస్తుతం అక్కడ 600 ఆదివాసీయుల పాఠశాల కూడా రూపొందిచబడింది. డా॥షైల్‌మాన్ (స్విస్) 'హేమలకసా'లో 'ఆమ్టే'ల దునియా' చూసి షాక్ తిని, అక్కడి జనాల కోసం ఎంతో ధన సహాయం చేసి 'ఆత్మీయ మిత్రుడై' పోయాడు.

డా॥ జగన్నాథ్ వాణి (కెనడా) నుంచి పాఠశాల కోసం హాస్టల్ కోసం ఎంతో ఆధారభూతడయ్యాడు. ఎప్పటిలాగే రాజకీయాలతో మన 'మెదడు'ను తిని పారేసే పెద్దోళ్ళు తూ-తూ మంత్రాల్లా 'పిక్నిక్' విజిట్స్‌తో వచ్చి 'ఆహా!' - 'ఓహో' అన్నారే తప్ప, చేసిందేమీ లేదు.

రెండు నెలల క్రితం మమ్మల్ని ఆత్మీయంగా ఆహ్వానించిన డా॥ ఆమ్టే దంపతులు, అనుకోకుండా వచ్చి చేరిన అతిథుల వల్ల కొంచెం ఇబ్బంది పడిపోయారు. మేము రాత్రి 'ఆలపల్లి' లోని వంద సంవత్సరాల బ్రిటిష్ కాలం నాటి 'గెస్ట్ హౌస్'లో దయ్యాల కథలూ- షికార్ కథలూ చెప్పకొని మరునాడు చేరుకున్నాం.



తినలేదు.

ఆలోచించారు. గోండు భాష నేర్చుకున్నారు. ఆఖర్న డా॥ ప్రకాశ్ ఆమ్టే తన 'యూనిఫారమ్'ను కూడా (గాంధేయవాదిలా) మార్చుకున్నాడు. నాటి నుంచి నేటిదాకా 'ప్రకాశ్' యూనిఫార్మ్ ఖద్దరు నిక్కరు, చేతుల్లేని ఖద్దరు బనీను అంతే!

'పద్మశ్రీ' పురస్కారం, 'భగవాన్ మహావీర్ అవార్డ్', 'దలైలామా' స్వయంగా అందించిన 'దివాలీ బేన్ మెహతా సోషల్ వెల్‌ఫేర్ అవార్డ్' లాంటివి అందుకునే సందర్భంగా 'ప్రకాశ్' ఖద్దరు నిక్కరు బనీన్ వదిలేసి, ఖద్దరు కుర్తా-పైజామా ధరించి ఉండొచ్చు.

ఎట్టకేలకు పేషెంట్ దొరికాడు!

'హనీమున్ జంట'కు ఎన్నో రోజుల వరకు పేషెంట్స్ లభ్యం కాలేదు.

ఒక రోజు మూర్ఛరోగం ఉన్న పిల్లవాడు మంటల్లోపడి కాలిపోయి స్పృహ తప్పిపోతే కొంత మంది 'మాడియా గోండులు' మొండిగా ఎత్తుకొని తీసుకొచ్చారు.

'డా॥ ఆమ్టే' దంపతులకు తొలి పేషెంట్‌ను చూసి నవ్వాలో ఏడ్వాలో అర్థం కాలేదు. ఎలాగైనా సరే వాడిని కాపాడాలి... బ్రతికించాలి అని అహర్నిశలూ కష్టపడ్డారు.

వాళ్ళ తపన, పట్టుదల 'రిజల్ట్స్' ఇచ్చాయి. కాలిపోయి, మగతగా పడి ఉన్న మాడియా గోండు అబ్బాయి కళ్ళు తెరిచాడు. మెల్లగా నవ్వి....'చాకోట్ మంతోన్...' (నేను బాగానే ఉన్నా) అన్నాడు. నేడు హేమలకసా ఆసుపత్రిలో సంవత్సరానికి సగటుగా 45000 నుంచి 50000 దాకా పేషెంట్స్ గోలగోలగా ఎక్కడెక్కడి నుంచో పరుగులెత్తి వస్తుంటారు.

'నిక్కర్ బనీన్' డాక్టర 'ఖుష్' అయిపోయాడు. పగలూ రాత్రీ పేషెంట్స్ గోల చూసి డా॥ మందాకిని విసుక్కోలేదు. రామాయణంలో రాముడూ- సీతల్లా వాళ్ళది వనవాసం కాదు. గోండు సామ్రాజ్యంలో నిస్వార్థ సేవ అది. దాని ఆనందం వేరే! కార్పొరేట్ ఆసుపత్రి కాసుల గలగలలు కావు అవి. బోగస్ బిల్లు తంటా రాజకీయాలు లేవక్కడ.

బహుమతిగా అందిన జంతువుల నిలయం

'యానిమల్ ఆర్క్'

ఒక రోజు 'ఆమ్టే' దంపతులు సాయంత్రం షికారుకు వెళ్తుంటే ఓ వింత కన్పించింది. కొంత మంది గోండులు వెదురు కర్రలకు షికారు చేసిన కోతుల జంటను తీగలతో కట్టి తీసుకొస్తున్నారు. చచ్చిన తల్లి కోతి స్తన్యం గ్రోలుతోంది పసి 'కోతి పిల్ల'. డా॥ దంపతులు ఆ దృశ్యం చూసి కదిలిపోయారు.

-"షికార్ చేసి వన్యప్రాణులను చంపటం మంచిది కాదు... సరే ! బతికి ఉన్న కోతి పిల్లనైనా మాకు ఇచ్చేయండి" అని చెప్పారు.

-'సిల్లే... సిల్లే' అని లొల్లి చేసిన గోండులు-'ఆ కోతిపిల్ల మా పిల్లల భోజనం' అని తెగేసి చెప్పారు. అవాక్కయి పోయిన 'ఆమ్టే' ఆఖరకు ఐదు రూపాయలిచ్చి కోతి పిల్లను కొనుక్కున్నారు. తన గుడిసె ముందు కట్టి ఉంచారు. ఆ కోతి పిల్ల కట్లు తెంపుకొని అస్తమానం 'మందాకిని' చీర పైటను గట్టిగా పట్టుకొని తిరుగుతూ ఉండేది.

చేతుల్లో పైసా ఆదాయం లేని గోండులు.... 'చడ్డీ -బనీన్' డాక్టర్లు వాడిన మందుల ఋణం తీర్చుకోవడానికి అడవిలో షికార్ చేయకున్నా - దిక్కూ మొక్కూ తెలియక - అనాథలుగా చిక్కిన వన్య ప్రాణుల పిల్లలనూ, గాయపడ్డ వన్య జంతువులనూ తీసుకొచ్చి 'బహుమతి'(!)గా అందించసాగారు.

అలా ఒక్క కోతి పిల్లతో ప్రారంభమైన డా॥ ప్రకాశ్ ఆమ్టే 'యానిమల్ ఆర్క్'లో సింహం, రెండు-మూడు చిరుతలూ, లెక్కలేనన్ని విషసర్పాలూ, కొండ చిలువలూ, ఎలుగుబంట్లూ, మొసళ్లూ, అడవి కుక్కలూ, తోడేళ్ళూ, నక్కలూ, అలిగేటర్లూ, జింకలూ, కోతులూ, రకరకాల పక్షులూ, అడవి పందులూ, నీల్‌గాయ్‌లూ, ముళ్ల పందులూ వచ్చి చేరాయి.

'ఆడుకోడానికి అర్జంట్‌గా బల్లి కావాలీ...'

-"డాక్టర్ గారూ! రండి... మొన్న ఎవరో ఎలుగుబంటి పిల్లను తెచ్చి ఇచ్చారు. చూద్దాం... రండి...!" -'అరేఁ! భాభీజీ...! సరైన సమయంలో వచ్చారు. పదండి... ఇప్పుడే చిరుతకూన వచ్చి చేరింది... రండి పలకరించి వద్దాం....' అని అతి ఉత్సాహంగా, మొహం నిండా వెలిగే చిరునవ్వుల డా॥ ప్రకాశ్ ఆమ్టేని చూసి మాకు ముచ్చటేయటమే కాదు... ఎంతో అభిమానం ... గర్వం!

అంతకన్నా గమ్మత్తైన ఆశ్చర్యం ఇంకోటి ఉంది.

వాళ్ళ పెద్దబ్బాయి డా॥ దిగంత్ ఆమ్టే, సతీమణి డా॥ అనఘా ఆమ్టే 'గోవా' వాస్తవ్యురాలు. వాళ్ళ రెండేళ్ళ బుడతడు 'అర్ణవ్' మేము వెళ్లిన పూట గోల చేస్తున్నాడు.

ఆ వయస్సు పసిపిల్లల్లా ఆ గోల 'చాక్లెట్స్' కోసమో - 'బంతి' కోసమో కాదు.

-'తాతయ్యా! ఆడుకోవడానికి నాకు బల్లి కావాలీ... ఇవ్వండీ... అర్జంట్'గా!

అది విని మాకు నవ్వాలో ఏడ్వాలో అర్థం కాలేదు. మా వెంబడి ఉన్న ధైర్య సాహసాల సిటీ యువతులు 'బాప్‌రే' అని పెంపర్లాడారు. జలదరించారు. భయపడి కారువైపు పరుగెత్తి పోయారు.

ముసి ముసి నవ్వులు నవ్వుతూ తాతయ్య ప్రకాశ్ ఆమ్టే-'సర్లే! ఇప్పుడు బల్లులు పడుకున్నాయి. పొద్దున్నే పాములతో ఆడుకుందువుగానీ...' అంటుంటే, మాకూ ఒళ్ళంతా పాములూ, జెర్రులూ పాకినంత పనైంది. మా కలవరపాటు గ్రహించి 'మందకినీ' గారు ఎంత ప్రయత్నించినా నవ్వు ఆపుకోలేక పోయారు.

తెల్లవారుతూనే 'బాల అర్ణవ్' పామును మెడలో వేసుకొని 'బాల శివుడి' లా ఆనందంగా కేరింతలతో మమ్మల్నందరినీ హడల గొట్టేశాడు.

కొన్నాళ్ళ క్రితం రెండు చిరుతలూ, రెండు ఎలుగుబంట్లూ, 5-6 కుక్కలూ వాటి వీపు మీద స్వారి చేస్తూ కోతులూ, వెంటరాగా, 'ఆమ్టే' దంపతులు పిల్లలతో పాటు మూడు మైళ్ళ దూరం లో నది దగ్గరికి షికారుకెళ్ళేవారు. మెడలో గొలుసులూ, పట్టాలూ, తాళ్ళూ, ఏమీలేని ఆ అడవి జంతువులు చెట్టా పట్టాలేసుకుంటూ నదిలో ఈత కొడ్తూ విహారం చేసేవి.

"చాల్లెండి... చీకటి పడ్తోంది. పదండి ఇక...' అని 'ప్రకాశ్'- ఇషారా చేస్తూనే అవన్నీ నీళ్ళల్లోంచి ఒడ్డుకొచ్చి తలలూపుతూ ఇంటికొచ్చేవి - అంటే ఎంత మంది నమ్ముతారు?

❄

కథ

ఎస్. నాగేశ్వరరావు

కథా నిలయం శ్రీకాకుళం

మంచి కాకి

సాయం సమయం... చల్లని గాలి వీస్తోంది. వేసవికాలం కావడంతో అప్పటి వరకూ ఎండ తాపానికి విలవిలలాడిన ప్రాణాలు పిల్ల తెమ్మరకు సేద తీరుతున్నాయి. పెరట్లో బాదం చెట్టు మీద కాకులు గోలగోలగా అరుస్తున్నాయి. పండిన బాదం కాయలను ముక్కులతో పొడిచి కింద పడేస్తున్నాయి. పూర్తిగా తినడానికి పనికిరాని కాయల కోసం అవి పోట్లాడుకుంటున్నాయి.

బాదం చెట్టు కింద పడక కుర్చీలో కూర్చుని దీర్ఘాలోచనలో ఉన్న పరంధామయ్య ఏకాగ్రతను మీదపడుతున్న బాదం కాయలు ఏమీ చేయలేకపోతున్నాయి. కాకిగోలను మించిన ఆందోళన ఆయన మనసులో రొదపెడుతోంది.

పరంధామయ్య ఇంతకు ముందు ఏమైనా ఇప్పుడు మాత్రం రిటైర్డ్ స్కూల్ టీచర్. భార్య, కొడుకు, ఇద్దరు కూతుళ్ళు అతని కుటుంబం. "బతకాలంటే బడిపంతులుగానే బతకాలి" అనే ఈ కాలం నానుడి పరంధామయ్యకి ఏమాత్రం సరిపోదు. తోటి వాళ్లంతా పాఠం చెప్పాల్సిన బడిలో ఉబుసుపోని కబుర్లతో కాలక్షేపం చేసి అదే పిల్లలని ప్రయివేట్ల పేరుతో ఇళ్లకు, ట్యుటోరియల్స్‌కు రప్పించుకుని వేలకు వేలు గడిస్తుంటే పరంధామయ్య మాత్రం దీనికి పూర్తిగా వ్యతిరేకి. ప్రభుత్వం నుండి జీతం రాళ్లు తీసుకుంటున్నాం గనుక తన విజ్ఞానం అంతా పాఠశాలలో పిల్లలకే పంచాలనుకునే సత్తెకాలం మనిషి, దీంతో పనిచేసినంత కాలం ఏమాత్రం వెనకేసుకోలేకపోయాడు. తన జీతం డబ్బులతోనే పెద్ద కూతురికి పెళ్లి చేశాడు. రిటైర్ అయ్యాక కొడుకు శంకరాన్ని చదివించడమే గాక వేలకు వేలు ఖర్చుచేసి కోచింగ్ ఇప్పించాడు. వాడికి ఉద్యోగం వస్తే ఇక ప్రశాంతంగా జీవితం వెళ్లదీయొచ్చని పరంధామయ్య ఆలోచన.

చివరికి శంకరానికి ఒక బ్యాంకులో ఉద్యోగానికి ఇంటర్వ్యూ వచ్చింది. ఇంటిల్లిపాదీ ఆనందించారు. కొడుక్కి ఉద్యోగం వస్తే తనకు ఆసరా గాకపోయినా తన బతుకు తాను బతుకుతాడని పరంధామయ్య అనుకున్నాడు. ఆరోజు పరంధామయ్యకు ఇంకా గుర్తుంది. ఇంటర్వ్యూకి వెళ్ళిన శంకరం ఢీగాలుగా వచ్చాడు.

"అదేంరా శంకరం అలా ఉన్నావు... ఇంటర్వ్యూ ఏమైంది...!?" పరంధామయ్య భార్య పార్వతి ఆతృతగా ప్రశ్నించింది.

"ఏం లేదు...!!" శంకరం ముక్తసరిగా చెప్పాడు.

"ఏమీ లేకపోడం ఏమిటిరా ఇంటర్వ్యూ ఏమైంది.?" ఈ సారి పరంధామయ్యే అడిగాడు. "మనలాంటి మధ్యతరగతి వాళ్ళు పెద్ద ఉద్యోగాలకు ఆశపడకూడదు నాన్నా" బొంగురు గొంతుతో అన్నాడు శంకరం.

"ఏమైందో చెప్పమంటే వేదం చెబుతావేమిటిరా?"

"ఏముంది ఇంటర్వ్యూ బాగానే చేశాను. వాళ్లు అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పాను. కానీ.. కానీ... వాళ్ళు అడిగిన చివరి ప్రశ్నకే సమాధానం చెప్పలేకపోయాను. ఈ ఉదోగ్యం నాకు రాదు నాన్నా...!!!" కన్నీళ్ల పర్యంతం అయ్యాడు శంకరం.

ఎలా ఊరడించాలో పరంధామయ్యకు అర్ధం కాలేదు. రెండు రోజుల్లో లక్షరూపాయలు తాను ఎలా తేగలడు. అమ్మడానికీ, తాకట్టు పెట్టడానికీ తన దగ్గర తాతలనాటి ఆస్తులు లేవు. పోనీ ఎక్కడైనా అప్పు చేద్దామా అంటే రిటైర్ అయిన ఉద్యోగికి లక్ష రూపాయలు ఎవరు అప్పు ఇస్తారు! ఏం చేయాలో తెలీక పరంధామయ్య తల పట్టుకుని కూర్చుండిపోయాడు.

"నువ్వు చెప్పలేని ప్రశ్న ఏమడిగారురా?"

"నీకు ఉద్యోగం కావాలంటే లక్షరూపాయలు లంచం ఇవ్వాలి ఇవ్వగలవా!?! అని అడిగారు నాన్నా...!! ఏం చెప్పమంటావ్ సమాధానం. రెండు రోజుల్లో లక్ష రూపాయలు కట్టాలట. లేకపోతే లక్షా యాభైవేలు ఇవ్వడానికి వేరే వాడు సిద్ధంగా ఉన్నాడట. మూడేళ్లు కంటి మీద కునుకు లేకుండా ప్రిపేర్ అయితే వచ్చిన ఇంటర్వ్యూ ఇది నాన్నా...! అదీ చివరకి వచ్చేసరికి డబ్బులతో నా కష్టాన్నీ, సామర్థ్యాన్నీ తూకం తూచి రెండు రోజుల గడువుతో నా భవిష్యత్తును వేలం వేస్తున్నారు. నాన్నా..!!" భోరుమన్నాడు శంకరం.

కొడుక్కి ఎలా సమాధానం చెప్పాలో.. ఎలా ఊరడించాలో పరంధామయ్యకు అర్ధం కాలేదు. రెండు రోజుల్లో లక్షరూపాయలు తాను ఎలా తేగలడు. అమ్మడానికీ, తాకట్టు పెట్టడానికీ తన దగ్గర తాతలనాటి ఆస్తులు లేవు. పోనీ ఎక్కడైనా అప్పు చేద్దామా అంటే రిటైర్ అయిన ఉద్యోగికి లక్ష రూపాయలు ఎవరు అప్పు ఇస్తారు! ఏం చేయాలో తెలీక పరంధామయ్య తల పట్టుకుని కూర్చుండిపోయాడు.

ఆ రోజు ఇంట్లో ఎవరూ భోజనం చేయలేదు. ఇంటినిండా శ్మశాన వైరాగ్యం పరుచుకుంది. మనశ్శాంతి కోసం సుందరకాండ చదువుతున్న పరంధామయ్య దగ్గరకి శంకరం వచ్చాడు.

"నాన్నా..." నెమ్మదిగా పిలిచాడు. "నువ్వు ఏమీ అనుకోనంటే ఒక మాట చెబుతాను" చెప్పమన్నట్టు చూశాడు పరంధామయ్య.

"చెల్లి పెళ్ళి ఇప్పట్లో చేయం కదా.! దాని చదువు పూర్తయ్యే సరికి రెండేళ్లు పడుతుంది. అందుకని..!!" నీళ్లు నమిలాడు శంకరం.

"అందుకని...!!?" అర్థంగాక అడిగాడు పరంధామయ్య.

"ఏమీలేదు.. చెల్లి పెళ్లి కోసం బ్యాంకులో వేసిన డబ్బు ఇస్తే... నాకు ఉద్యోగం రాగానే నా జీతం డబ్బుతో బాటూ బ్యాంకు లోన్ తోసుకుని చెల్లి పెళ్లి చేసేద్దాం..." అని వివరించాడు శంకరం.

పరంధామయ్యకు ఏం చేయాలో తోచలేదు. రిటైర్మెంటు సొమ్ముని కూతురు పెళ్లి కోసం ముందు జాగ్రత్తగా బ్యాంకులో వేశాడు. అది కాస్తా ఇప్పుడు కొడుక్కి ఇచ్చేస్తే... ఆనక వాడు తమని పట్టించుకోకపోతే..?" అదే అనుమానం కొడుకుని అడిగాడు.

"అదేంటి నాన్నా చెల్లి పెళ్లి చేయాల్సిన బాధ్యత నాకు మాత్రం లేదా..?!" కేవలం అప్పుగానే ఆ డబ్బు తీసుకుంటాను. నెల నెలా జీతం రాగానే బ్యాంకులో జమచేసి రెట్టింపు డబ్బుతో చెల్లి పెళ్లి ఘనంగా చేస్తాను. నన్ను నమ్ము నాన్నా" ప్రాధేయపడ్డాడు శంకరం.

అయినా పరంధామయ్యకు మనస్కరించలేదు. ఈ రోజుల్లో కన్నవాళ్లకి బతికుండగానే కొరివి పెడ్తున్న కొడుకుల వైనాలు వినీ, చూసీ ఉన్నాడు. అందుకే కొడుకుని నమ్మి తన చేతిలో ఉన్న డబ్బు వదులుకొని కూతురు భవిష్యత్తును గాలిలో ఉంచదానికి తను సిద్ధపడలేదు. అదే విషయం కొడుక్కి తెగేసి చెప్పాడు కానీ శంకరం తిండి మానేసి పట్టుబట్టడం, భార్యా కూతురూ అతనికే మద్దతు ఇవ్వడంతో పరంధామయ్య ఒప్పుకోక తప్పలేదు.

గోలగోలగా అన్నం మీద కలబడుతున్న కాకుల గుంపు వైపు చూశాడు పరంధామయ్య. కాకుల గుంపులో ఒక కుంటి కాకి ఉంది. ఒంటి కాలుతోనే అది గెంతుతోంది. అన్నం వైపు వెళ్లాలని ప్రయత్నిస్తోంది. మిగిలిన కాకులన్నీ ఆ కాకిని వెనక్కి తోసేస్తున్నాయి. అయినా కుంటి కాకి తిరిగి అన్నం వైపు వెళ్తూనే ఉంది. బ్యాలెన్స్ నిలపుకోలేక పడిపోతోంది. రెక్కలతో తమాయించుకుని తోటి కాకుల్ని తప్పించుకుని అన్నం వైపు సాగుతోంది. కాకులు తొక్కేస్తున్నాయి. అది ముక్కుతో వాటితో కలబడుతోంది. మిగిలిన కాకులు దానికి దారివ్వక తప్పలేదు. ఒంటి కాలితోనే ముందుకు గెంతి అన్నాన్ని చేరుకుంది.



శంకరానికి ఉద్యోగం వచ్చింది. మొదటి మూడు నెలలూ చెల్లెలి డబ్బు విషయం అతను ఎత్తలేదు. కొడుకే చెబుతాడని పరంధామయ్యా అడగలేదు.

ఒక రోజు ఎవరో అమ్మాయిని వెంటబెట్టుకు వచ్చిన కొడుకు వంక ప్రశ్నార్థకంగా చూశారు పరంధామయ్య దంపతులు. "ఈమె నా కొలీగ్, మేమిద్దరం ప్రేమించుకున్నాం. పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకున్నాం" చావు కబురు చల్లగా చెప్పాడు కొడుకు. అంటే సన్నగా రాగం తీయబోయిన భార్యని మందలించాడు పరంధామయ్య.

"ఏమిటిరా ఇది? ఇంట్లో పెళ్లికాని పిల్ల ఉండగా నీ పెళ్లికి ఏం తొందరొచ్చింది" ప్రశ్నించాడు.

"దాని పెళ్ళి కోసమే ఈ ఏర్పాటు. నాతో బాటూ నా భార్యకూడా సంపాదిస్తే ఇద్దరి జీతాలతో చెల్లి పెళ్ళికి డబ్బు తొందరగా కూడ బెట్టొచ్చని" సూక్ష్మం చెప్పాడు శంకరం.

ఇంకా తాను మాట్లాడితే తన పెద్దరికం మిగలదని గ్రహించిన పరంధామయ్య వారి వివాహం జరిపించేశాడు. రెండు నెలలు తిరగకముందే ఇల్లు ఇరుకుగా ఉందనీ, పెళ్లి కాని పిల్ల ముందు తాము ఆనందంగా ఉండలేకపోతున్నామనే వంకతో శంకరం వేరే కాపురం పెదుతుంటే మౌనంగా ఉండిపోయాడు పరంధామయ్య. కొడుకు ఎలా పోయినా తన పిల్ల పెళ్లికి దాచిన డబ్బు తిరిగి ఇస్తే చాలుననుకున్నాడు. కానీ ఏ ఒక్క రోజూ కొడుకు బ్యాంకులో కూతురు పేర ఒక్క రూపాయీ జమ చేయకపోవడంతో ఆందోళనకు గురయ్యాడు. ఒక రోజు కొడుకుని నిలదీశాడు.

"ఏంటి నాన్నా మీరేదో నా దగ్గర డబ్బు దాచినట్లు నిలదీస్తున్నారు? ఒక్కసారిగా లక్ష రూపాయలంటే మాటలా? పదో పరకో అయితే సర్దగలను. అయినా కన్నవాళ్లు పెంచగానే సరా? వాళ్లకి ఉద్యోగం సద్యోగం చూపించాల్సిన బాధ్యత మీకు లేదా! మాట్లాడితే చాలు నాకు మీ డబ్బు అంతా దోచిపెట్టినట్లు ఫీల్ అయిపోతున్నారు. డబ్బులేం చెట్లకి కాయడం లేదు. చూద్దాం లెండి. చెల్లి పెళ్లికి ఇంకా టైం ఉందిగా. ముందు ఇల్లు కట్టనివ్వండి" గడగడా మాట్లాడుతున్న కొడుకు వైపు చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయాడు పరంధామయ్య.

కొడుకు ఎప్పటికైనా ముంచుతాడని తన అంతరాత్మ చెబుతున్నా అది కాస్తా అనుభవంలోకి వచ్చాక తట్టుకోలేకపోయాడు అతను. నోట మాట రాక కన్నీళ్ల పర్యంతం అవుతూ వెనుదిరిగాడు.

అతనికి అంతా శూన్యంగా తోచింది. తన అవివేకం వల్ల చిన్న కూతురు అన్యాయం అయిపోతుందనే వాస్తవంతో కన్న తండ్రి హృదయం ఆవేదనకు గురైంది. పెరట్లో బాదం చెట్టు కింద మూడు రోజుల నుంచి ఏకబిగిన ఆలోచిస్తున్నా పరంధామయ్య సమస్యకి పరిష్కారం లభించలేదు.

కాకులు ఒక్కసారిగా గోల చేయడంతో ఆలోచనలోంచి బయటికి వచ్చాడు పరంధామయ్య. కూతురు ఆరోజు మిగిలిన అన్నం బాదం చెట్టు కింద వేసినట్లుంది. కాకులన్నీ గోల చేస్తూ ఒక్కసారిగా అక్కడ వాలాయి. గోలగోలగా అన్నం మీద కలబడుతున్న కాకుల గుంపు వైపు చూశాడు పరంధామయ్య. కాకుల గుంపులో ఒక కుంటి కాకి ఉంది. ఒంటి కాలుతోనే అది గెంతుతోంది. అన్నం వైపు వెళ్లాలని ప్రయత్నిస్తోంది. మిగిలిన కాకులన్నీ ఆ కాకిని వెనక్కి తోసేస్తున్నాయి. అయినా కుంటి కాకి తిరిగి అన్నం వైపు వెళ్తూనే ఉంది. బ్యాలెన్స్ నిలుపుకోలేక పడిపోతోంది. రెక్కలతో తమాయించుకుని తోటి కాకుల్ని తప్పించుకుని అన్నం వైపు సాగుతోంది. కాకులు తొక్కేస్తున్నాయి. అది ముక్కుతో వాటితో కలబడుతోంది. మిగిలిన కాకులు దానికి దారివ్వక తప్పలేదు. ఒంటి కాలితోనే ముందుకు గెంతి అన్నాన్ని చేరుకుంది.

ఆ దృశ్యాన్ని గమనిస్తున్న పరంధామయ్యకు జ్ఞానోదయం అయినట్లు అనిపించింది. ఒక మూగజీవి తనతోటి వాళ్లు తనను వెనక్కి నెట్టేస్తున్నా కాళ్లతో తొక్కేస్తున్నా తన అంగవైకల్యాన్ని సైతం అధిగమించి తనకు కావాల్సిన ఆహారాన్ని పట్టుదలతో సంపాదించుకుంది. మరి తాను! తన కొడుకు తనకు అన్యాయం చేశాడని అన్ని అవయవాలూ సవ్యంగా ఉండి, జవసత్వాలు ఉండీ దిగులుగా చేతగాని వాడిలా మూడు రోజుల నుంచి దిగులు పడుతూ కూర్చున్నాడు. కొడుకు వెన్నుపోటు పొడిస్తే ఏమైంది? ఇంకా తనలో సత్తా ఉంది. ఎలాగైనా కష్టపడతాను! తన కూతురు పెళ్లి ఉన్నంతలో ఘనంగా చేస్తాడు. కొడుకే కాదు ఏ ఒక్కడి సాయం లేకుండానే తన సమస్యలన్నీ తాను పరిష్కరించుకోగలడు. ఒక కుంటి కాకికి ఉన్నపాటి పట్టుదల తనకు లేదా?"

కృతనిశ్చయంతో పరంధామయ్య ముందుకు కదిలాడు. మరునాడే వాళ్లింటి ముందు "పరంధామయ్య ట్యుటోరియల్స్, ఎల్‌కేజీ నుండి డిగ్రీ వరకు చెప్పబడును" అన్న బోర్డు వెలిసింది.

మరో రెండేళ్ళు గడిచేసరికి ఆ బోర్డు కాస్తా పరంధామయ్య జూనియర్ కాలేజీగా మారింది. ఒక శుభ ముహూర్తాన పరంధామయ్య చిన్న కూతురు పెళ్లి ఘనంగా చేశాడు. ఆ పెళ్లికి అయిన వాళ్లందరినీ ఆహ్వానించాడు కొడుకును మినహా. భర్తతో సహా కాళ్లకు నమస్కరిస్తున్న కూతుర్ని ఆశీర్వదిస్తూ పరంధామయ్య సన్నగా గొణిగాడు "కుంటి కాకీ నీకు జోహార్లు" అని.

❁



శంకర్, జైకిషన్

డా॥ జె.పి.వైద్య

దురదృష్టం వెన్నాడితే...!

కొందరు 'తథాస్తు దేవతల్లా' - 'ఇక చాలు' అన్నట్టే దురదృష్టం వేటాడింది. ఆత్మీయుడైన 'జైకిషన్' దూర మయ్యాడు... 'రాజ్‌కపూర్' పట్టించుకోలేదు. పెహల్వానీ షోకున్న శంకర్ సంగీతం మనసు్స మౌనంగా రోదించింది. కాని నోటి దురుసుతనం పోలేదు. ఎత్తిన మాట ఎత్తకుండా తిట్టి దులిపేసేవాడు శంకర్ తన 'వ్యక్తిగత కంపెనీ'లో.! ఆవేదన ఏ సరి గమలకూ అందనిది.

'అదృష్టం', 'దురదృష్టం' మన అందరి జీవితాల్లో చెడుగుడు లేదా ట్వంటి ట్వంటి క్రికెట్ ఆడి 'పరేషాన్' చేసి పారేస్తూ ఉంటుంది.

'జీవితం ఒక లాటరీ... ప్రేమ పెద్ద పజిల్... అన్నింటి కన్నా ముఖ్యమైంది. చేతుల్లోంచి ఇసుక జారినట్టు జారిపోయేదీ అదృష్టం.. 'నసీబ్' అని ఒకరు చెప్తే

'ఎరువిచ్చిన బుక్కు
మళ్లీ చూడ్డం కూడా గొప్ప లక్కు' అన్నారు ఆరుద్ర.

దురదృష్టం అదేపనిగా వేటాడి, వెంటాడి ఆటలాడించే దురదృష్ట వంతులూ ఉన్నారు ఈ మాయదారి ప్రపంచంలో...

'కామెంట్రీ వింటుంటే, ట్వంటి ట్వంటి క్రికెట్ టెన్షన్ అనుభవిస్తున్నప్పుడు 'ఠపీ'మని కరెంటు పోవడం లేదా 'వడియాలు పెట్టే రోజే వడగళ్ళ వాన జోరున భోరుమని ఉతికేయడం' కూడా దురదృష్ట శకునాలే!

అందుకే కవుల కలం దులుపుతూ రాస్తుంది.

"మనమంతా బానిసలం, గానుగులం, పీనుగులం, వెనుక దగా, ముందు దగా, కుడి ఎడమల దగా - దగా!"

రాజకీయాల్లో, సాహిత్యంలో, జీవితంలో దురదృష్టం 'బంతి' ఆట ఆడుతున్నట్టే సంగీతం దునియాలోనూ 'గుగ్లీ'లు వేసింది. లైన్ అండ్ లెంత్ రూల్స్ గట్రా లేకుండా మంచి మంచి వాళ్ళు సినీ సంగీతం దునియాలో నిర్దయగా తెర వెనుక జారిపోవాల్సి వచ్చింది.

'ది గ్రేటెస్ట్ షోమాన్ ఆఫ్ ఇండియన్ సినిమా' నీలి కళ్ళ అందగాడు 'రాజ్‌కపూర్' బర్సాత్‌తో పరిచయం చేసిన శంకర్ జైకిషన్‌లు దశాబ్దాలపాటు హిందీ సినీ సంగీత ప్రపంచాన్ని దాదాపు 'ఏకఛత్రాదిపత్యంగా ఏలారు. వాళ్ళ మాటకు తిరుగుండేది కాదు. ఒక్క 'భైరవి' రాగంతోనే వాళ్ళు సినీ సంగీత సామ్రాజ్యం ఎల్లలను దేశం నిండా పాకించారు. మారు మ్రోగించారు.

కొందరు 'తథాస్తు దేవతల్లా' - 'ఇక చాలు' అన్నట్టే దురదృష్టం వేటాడింది. ఆత్మీయుడైన 'జైకిషన్' దూరమయ్యాడు... 'రాజ్‌కపూర్' పట్టించుకోలేదు.

పెహల్వానీ షోకున్న శంకర్ సంగీతం మనస్సు మౌనంగా రోదించింది. కాని నోటి దురుసుతనం పోలేదు. ఎత్తిన మాట ఎత్తకుండా తిట్టి దులిపేసేవాడు శంకర్ తన 'వ్యక్తిగత కంపెనీ'లో.!

ఆవేదన ఏ సరిగమలకూ అందనిది.

'తెరి ప్యారీ ప్యారీ సూరత్‌కో కిసీకి నజర్ నా లగే చష్మే బద్దూర్' (ససురాల్ 1961)

'ఎహెసాన్ తెరా హోగా ముఝ్‌పర్, దిల్ చాహతా హై తో కహనేదే' (జంగ్లీ 1961)

'సౌ సాల్ పహలే ముఝే తుమ్‌సే ప్యార్ థా' (జబ్ ప్యార్ కిసీ సే హోతా హై 1961)

'తుమ్ రూఠీ రహో మై మనాతా రహూఁ' (ఆస్ కా పంఛీ 1961)

మొత్తం 14 పాటలు. 'జిస్ దేశ్ మే గంగా బహాతీ హై' సూపర్ డూపర్ హిట్స్'. ఆవారా, శ్రీ 420, చోరీ చోరీ, సంగమ్' లాంటి 'చిరయవ్వన గీతాల'ను అందించిన 'యస్.జే' జోడి 'పెహెచాన్', 'సన్యాసీ' పాటల కాలం వచ్చే సరికి కాస్తంత చతికిల పడి పోయినట్టే తోస్తుంది. పైగా, 'బినాకా గీత్ మాలా'లో అమీన్ సాయానీతో, రేడియో సిలోన్‌లోని అధికారులతోనూ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్ పొందడానికి 'చిత్రమైన యుక్తులూ - శక్తులూ' ఆడించడంలో పారించడంలో ఘటికులన్న అపముద్ర కూడా పడిపోయినందువల్ల చిత్రసీమలో కొత్తదనం కోసం వెంపర్లాడుతున్న 'దీవానా' గాళ్ళ వల్లా యస్.జెల హవా తగ్గి కాలక్రమేణా అంతటి 'పెద్ద వాళ్ళు' కూడా తెరమరుగున పడి పోయారు. శంకర్ జైకిషన్‌ల జోడీలో జైకిషన్ కాస్తంత రంగీలా రతన్.

'హమ్‌రాహీ' లోని 'ముఝ్‌కో అప్నేగలే లగాలో - ఇ మేరే హమరాహీఁ

'తుమ్‌కో క్యా బత్‌లావూఁ మైనే తుమ్‌సే కిత్ నా ప్యార్ హై' అనే గీతం 'లతా'తో ఎలాగైనా పాడించాలి అనే తపన జైకిషన్‌కు ఉంటే 'ఠార్'... అస్సలు పాడనంటే పాడను' అని భీష్మించుకొని కూర్చుండి పోయింది లతా!

'ముబారక్ బేగమ్' తో ఫిల్లర్‌లా పాడించి తర్వాత డబ్బింగ్ చేసి 'లతా'తో పాటను చిరయవ్వన గీతంలా సుస్థిరం చేద్దామనుకున్న 'జైకిషన్' 'తడప్' అలాగే ఆఖరు దాకా 'తడపాయిస్తూ' ఉండిపోయింది. ఆ గీతాన్ని పాడి 'ముబారక్ బేగమ్' ఎక్కడలేని పేరు తెచ్చుకుంది. అది నేటికీ ఎవర్ గ్రీన్ రొమాంటిక్ గీతం.

కాస్తంత ఓపిక చేసుకొని వినండి.

ఆ పాటలో ముబారక్ బేగమ్‌కు పోటాపోటీగా మహమ్మద్ రఫీ తన మనస్సునంతా రంగరించి మంత్రముగ్ధుడై గానం చేసిన వైనం తెలుస్తుంది.

'ప్యార్ హై' అన్నప్పుడు రఫీ గొంతులోని మార్దవం 'ప్రేమభావం' ఈ తరంలోని ఏ గాయకుడు అందిస్తాడనీ? అందించ గలుగుతాడనీ?

శంకర్ జైకిషన్‌లకు అసిస్టెంట్స్ సెబెస్టియన్ - దత్తారామ్‌లు! 'గోవా'లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న 'దత్తారామ్' ఆఖరు దాకా 'శంకర్- జైకిషన్'లను వదిలిపెట్ట లేదు.

యన్.దత్తా- దత్తా నాయిక్ అనే సంగీత దర్శకుడు ఉండేవాడు. 'దత్తారామ్' స్వతంత్రంగానూ కొన్ని సినిమాలకు సంగీతాన్ని సమకూర్చాడు కాని సినీ దునియాలో నమ్మకాలు, అంకెలు, అంధవిశ్వాసాలు, ముహూర్తాలు, అక్షరాల సంఖ్యల జోరూ, గుడ్డి నమ్మకాల హోరూ ఎక్కువే.!

'దత్తా' అనే పేరుకు అదృష్టదేవతకన్నా - దురదృష్టదేవత వరదహస్తమే తరచూ ఆశీర్వదించి నట్టుంది. యస్.డి. బర్మన్ గారికి అసిస్టెంట్‌గా జయ్‌దేవ్ కొన్ని గీతాలకు సంగీత దర్శకుడిగా, స్వతంత్రంగా ప్రతిభ

శాంతారాం


గులాం మహమ్మద్


మహమ్మద్ రఫి

చూయించగలిగాడు. నౌషాద్ దగ్గర గులామ్ మహమ్మద్ గలీ ఇంచు మించు అంతే!

ఈ తరం వాళ్ళకు జ్ఞాపకం ఉండక పోవచ్చు. కాని పాతతరం 'సంగీతం దీవానా' లకు 'పర్‌వరిష్' సినిమాలోని ముకేష్ గీతాల అందాలు ఇంకా వెన్నెల్లో కంటి చుక్కల్లా జ్ఞాపకం ఉండి ఉండొచ్చు.

ఆ గీతం – 'ఆంసూ భరీ హై ఏ జీవన్ కి రాహెఁ

కోయీ ఉన్ సే కహదో హమే భూల్ జాయే!!"

(ఈ జీవితపు మార్గాలన్నీ అశ్రు సముదాయాలే.... ఎవరైనా వెళ్ళి చెప్పం దయ్యా....! నన్ను మరచి పొమ్మనీ...)

ఆ రోజుల్లో 'నిజ జీవితపు దేవదాసు'లు ఈ పాటను తన దేవదాసు ఇమేజి పెంపొందించడానికీ గున్ గునాయించే వాళ్ళేమో!

అలనాటి 'పార్వతి'కి కూడా తెలిసే ఉండొచ్చు- 'సదరు దేవదాసు' ముకేష్ గీతంతో 'ఎమోషనల్ బ్లాక్ మెయిల్' చేస్తున్నాడనీ!

ఏది ఏమైనా ఆ గీతంలోని విరహం, బాధ, దుఃఖం నేటికీ 'తాజా'గానే ఉండిపోయింది. అది ముకేష్ గొంతులోని ఖాసియత్. అందుకే హిందీ సినీ సంగీతం దునియాలో దోసెడు పాటలు పాడినా దిగంతాల నిండా కీర్తి ప్రతిష్టలు ముకేష్ చుట్టూ తేజోవలయంలా వ్యాపించి పోయాయి.

దత్తారామ్ సంగీతం అందించిన మరో గీతం 'మస్తీ భరాహై సమా!' కూడా నేటికీ జ్ఞాపకం ఉండి పోదగ్గ గీతం. అంతే 'మస్తీ'తో మన్నాడే -లతా మంగేష్కర్ గానం చేశారు కూడా!

'అబ్ దిల్లీ దూర్ నహీ'-'ఖైదీ నెంబర్ - 911'-'సంతాన్'- కౌలా అద్మీ'- 'రాకా' ఇలాంటి చేతి వేళ్ళ మీద లెక్క పెట్టేన్ని సినిమాలకే సంగీతం అందించినా - ఏవో అదృష్ట 'సినీ మాయా' శక్తుల వల్ల దత్తారామ్ సినీ సంగీతం శిఖరాలను అందుకోలేకపోయాడు. అదే దురదృష్టమంటే!

సినీ సంగీతం ఉత్తరాదిదైనా - దక్షిణాదిదైనా శ్రోతలు ఎదురు చూసేది ఎప్పుడూ కొత్తదనాన్నే! స్వరాలు - లయ - తాళం - భావన-శబ్ద చిత్రాలు- వాటిని అంతే అందంగా, సరిగమల పూల రేకులు చల్లి అజరామరం చేయటం సంగీత దర్శకుల పని.

హిందీ సినీ సంగీతం దునియా ప్రారంభపు రోజుల్లో 'సైగల్' ప్రభావం చాలా కాలం ఉండిపోయింది.

'లయకారీ' గాన పద్ధతుల్లో 'పాశ్చాత్య సంగీతపు' విపరీత ధోరణులు వచ్చి చేరాయి. తొలి రోజుల్లో అలనాటి సంగీతం భీష్మాచార్యులు వాటిని పట్టించుకోలేదు. శాస్త్రీయ సంగీతాన్నే తమ తమ జీవితపు పరమావధిగా భావించి కృతకృత్యులయ్యారు.

సి. రామచంద్ర, శంకర్ జై కిషన్, ఆర్.డి. బర్మన్‌లు భారతీయ శాస్త్రీయ సంగీతంలో అద్భుతమైన రీతితో పాశ్చాత్య సంగీతాన్ని మేళవించి కృతకృత్యులయ్యారు. కొంత వరకు పోటీకి తట్టుకున్నారు కూడా!

'సెహ్రా'లోని లతా మంగేష్కర్ గీతం జ్ఞాపకం ఉందా?

'పంఖ్ హోతీ తో ఉడ్ ఆతిరేఁ రసియా ఓ బాలమా...

తుఝె దిల్ కా దాగ్ దిఖలాతిరేఁ....'

అలా సాగిపోతుంది. ఆ గీతం...

అది 'రామ్‌లాల్' సంగీత సృష్టి. వి. శాంతారాం లాంటి దిగ్గజులైన వారి కృపాదృష్టి ఉన్నా ఆయన్ను దురదృష్టమే వెన్నాడింది.

'గీత్ గాయా పత్థరోఁనే' ఆయన తొలి చిత్రం. జితేంద్ర, శాంతారాం తనయ రాజశ్రీ నటించిన ఆ చిత్రంలోని గీతాలన్నీ హిట్టే! కాని, ఆ తర్వాత?

మూలిగే నక్క మీద తాటికాయలు పడ్డట్టు-రీమేక్స్ లొల్లితో చంపుకుతింటున్నా మనం తెలివిగా తప్పించుకొని-ఇంకా 'తెరి ప్యారీ సూరత్' లనే వెతుక్కుంటున్నాం. దురదృష్టం మనలనూ వెన్నాడి, వేటాడితే?

'అల్లెట్ల ఐతది భాయ్ సాబ్! మనం పాటలు వినేటోళ్ళం! శ్రోతలం!

లావే బ్యాడ్ లక్ పాట ఉంటే 'రఫ్'మని బంద్ చెయ్యమా ఏందీ? ఆల్తూ ఫాల్తూ రీమిక్స్ ఓల్లు వింటరూ? పిసలేశిందా?' అనేవాళ్ళూ ఉన్నారు!

దట్స్‌వై! దురదృష్టం గారూ...!! తస్మాత్ జాగ్రత్త!!!

❋


'బర్సాత్'లో రాజ్‌కపూర్, నర్గీస్

లతా మంగేష్కర్


ఎన్ దత్తా

దీనిపై మీ స్పందనను రచయితకు తెలియచేయవచ్చు.
ఫోన్ : 08732223622

మనసా... తెలుసా?

హిప్నో కమలాకర్
ఫోన్ నెం: 9390044031

అతన్ని పెళ్లాడాలంటే...

నా వయస్సు 19సంవత్సరాలు. నేను కాలేజీలో చదువుతున్నాను. డిగ్రీ పూర్తయిన అబ్బాయిని ప్రేమించాను. మేమిద్దరం పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాం. మా విషయంలో అతని తల్లిదండ్రులు ఒప్పుకోవటం లేదు. మా వాళ్ళు అంగీకరించారు. మా ఇద్దరిదీ ఒకే కులమైనా సరే ఎందుకు ఒప్పుకోవడం లేదో అర్థం కావటం లేదు. నాకు వేరే వ్యక్తితో పెళ్ళి చేయాలని చూస్తున్నారు. నేనతన్ని పెళ్ళి చేసుకోకుండా బతకలేను. మాకు వివాహం జరిగే మార్గమేమైనా ఉందంటారా?

సరిత, గుంటూరు.

యవ్వనంలో వున్నప్పుడు యువతీ యువకులు ప్రేమించుకుంటూ అందమైన కలలు కంటారు. కానీ పెళ్ళి విషయానికొచ్చే సరికి అన్ని రకాల సమస్యలూ ఎదురవుతాయి. పెళ్ళి చేసుకోవడానికి చదువొక్కటే ముఖ్యం కాదు. పెళ్ళయిన తర్వాత ఎటువంటి సమస్యలు లేకుండా సుఖసంతోషాలతో బతకగలిగే పరిస్థితి వుందా అని తల్లిదండ్రులు ఆలోచిస్తారు. చదువు పూర్తి చేసుకొని ఉద్యోగంలో స్థిరపడగలిగితే పెళ్లికి పెద్దలు తప్పనిసరిగా అంగీకరిస్తారు. అందువల్ల ప్రాక్టికల్‌గా ఆలోచించండి.

మనసు మాట వినాలా!



నేను రెండు సంవత్సరాల నుండి ఒక విషయాన్నే రెండు విధాలుగా ఆలోచిస్తున్నాను. నేను ఏదైనా చేయాలనుకున్నప్పుడు ఆ తర్వాత అది అంత మంచి పద్ధతి కాదని తెలిసినా దానిని త్వరగా వదలలేకపోతున్నాను. నా మనసు నా మాట వినాలా? నా మనసు మాట నేను వినాలా? ఈ రెండింటిలో ఏది ఉత్తమమైంది? దీని వలన నా కాలమంతా వృధా అవుతోంది. సలహా ఇవ్వగలరు.

స్వాతి, హైదరాబాద్.

రెండు సంవత్సరాల నుండి ఒకే విషయాన్ని పదే పదే ఆలోచిస్తూ ఉండే సమస్యను అబ్సెసివ్ కంపల్సివ్ న్యూరోసిస్ అంటారు. ఈ వ్యాధి కల వ్యక్తుల్లో ఎక్కువ మంది మ్యారేజ్ కాకుండా ఒంటరి జీవితం గడుపుతున్న వారు, పెళ్ళయి భాగస్వామితో విడిపోయి ఒంటరిగా ఉంటున్నవారు కన్పిస్తుంటారు. కొందరిలో మానసిక ఒత్తిళ్ళు ఎక్కువగా పెరిగిపోవటం వల్ల అబ్సెసివ్ కంపల్సివ్ న్యూరోసిస్ పెరిగిపోతుంటుంది. మనసు చేసే గారడీలకు అంతే లేదు. ఒక విధంగా మనిషి మనసు చేతిలో కీలుబొమ్మ.... ఏ జీవరాశికి లేని మహా మేధాశక్తి మనిషి సొత్తు. గొప్ప మేధా సంపత్తి వున్న మనిషి శరీరంలో రెండు పరిపూర్ణ వ్యవస్థలు వున్నాయి. అవి మన శరీరం, మన మనసు. మన మెదడు మానసిక వ్యవస్థలకు కేంద్రం. విచిత్రమేమిటంటే మనలో 98 శాతం పరిమాణంలో ఉన్న మన శరీరాన్ని కేవలం 2 శాతం మాత్రమే ఉన్న మెదడు శాసిస్తుంది. మనిషి శరీరం- మనస్సు పరస్పర సహకారంతో ఉంటాయి. మనసు ఒక రూపం లేని ఒక అజ్ఞాతశక్తి. ఇంద్రియాలు అందించే సమాచారాన్ని బట్టి... మెదడు స్పందించే తరహాని బట్టి... "మనసు" యొక్క భాషలో చెప్పాలంటే ఇది ఒక ప్రోగ్రాం లాంటిది. మెదడు మన శరీర ఇంద్రియాలలో సన్నిహితంగా ఉండి వాటి చేత పని చేయిస్తూ ఆదేశాలిస్తూ మనుగడ సాగేలా చేస్తుంది. మనసు జ్ఞానేంద్రియం ద్వారా బయట ప్రపంచంలో మన శరీరం ఒక భాగం అయితే ప్రపంచమంతా మనసులో ఒక భాగంగా మారిపోతుంది. ముందు మీరు మీ మానసిక శారీరక స్థితిగతులను అర్థం చేసుకోండి. సమయాన్ని వృధా చేయకుండా ఏదో ఒక పని చేయడానికి ప్రయత్నం చేయండి. మీరు వెంటనే సైకియాట్రిస్ట్‌ను కలవండి. మందులు వాడుతూ కౌన్సిలింగ్ కూడా తీసుకోండి.

దేవుడు ఆగ్రహిస్తాడా!



మేం హిందువులం. కొంత కాలం క్రితం కొన్ని సమస్యలెదురైనప్పుడు క్రైస్తవమతం స్వీకరించాను. పూర్తి విశ్వాసాన్ని పెంచుకున్నాను. అయితే ఇంట్లో వాళ్ళ కుమల్లే ఇప్పుడు హిందూ దేవుళ్ళను పూజించాలనుకుంటున్నాను. మతం మార్చుకున్న తర్వాత తిరిగి మామూలుగా మారాలని అనుకుంటే దేవుడు ఆగ్రహిస్తాడేమోనని భయం. నా సమస్యకు పరిష్కారం చెప్పండి.

అనురాధ, విశాఖపట్నం.

ప్రాచీన కాలం నుంచీ మానవ సమాజాన్ని పరిశీలిస్తే సామాజిక నియంత్రణ సాధనాలుగా మతం, దేవుడు అనే వ్యవస్థ ప్రారంభమయింది. కోర్టులు, చట్టాలు, పోలీసు వ్యవస్థ ఏర్పడని రోజుల్లో మనుష్యుల యొక్క ప్రవర్తనను నియంత్రించడానికి మన పూర్వీకులు తెలివిగా ఏర్పరచిన విశ్వాసాలే ఇవి. అయితే ఇవి పెడత్రోవపట్టి ఎవరికి వారు 'మా దేవుడు, మా మతమే గొప్ప' అని వ్యవస్థ ఏర్పడడానికి కారణమైన మూలాలను విస్మరిస్తున్నారు. దేవుడు, మతం, అనే వ్యవస్థలు మనిషికి రక్షణను, ప్రశాంతతను ఇవ్వాలే తప్ప వారిని సంక్షోభానికి గురి చేయకూడదు. అలా గురి చేస్తుంటే వాటికి అతీతంగా జీవించడంలోనే మీరు నిజమైన ఆనందాన్ని పొందగలరు. వ్యక్తిగత, కుటుంబ, సామాజిక సంబంధాలను, కమ్యూనికేషన్ స్కిల్స్‌ను మరింత అభివృద్ధి పరుచుకోవడం ద్వారా నిజమైన జీవన మాధుర్యాన్ని మీరు అనుభవించగలుగుతారు.

చుట్టము

పింకీ వాళ్ళ ఇంటికి చుట్టాలొచ్చారు. పిల్లల్ని ముద్దు చేస్తూ
"పింకీ ఏదైనా ఒక మంచి పద్యం చెప్పమ్మా?" అన్నారు.
"అక్కరకు రాని చుట్టము..." అందుకుంది పింకీ.

ఏ రంగు పూలు?

"అమ్మా! చెల్లెలు ఒకటే ఏడుస్తోందే" పరుగెత్తుకొచ్చాడు చింటూ.
'ఏమైందట?" తల్లి అడిగింది
"చెల్లి నోరు చూసి నోరు పూసిందని చెప్పిందట టీచర్" అన్నాడు వాడు .
"ఏ రంగు పూలంట?" పరధ్యానంగా అడిగింది తల్లి.

- తుమ్మెర రాధిక, తొర్రూరు, వరంగల్.

రిక్షా పిచ్చి

మాష్టారు: ఏరా రాము! నువ్వు పెద్దయ్యాక ఏం చేస్తావ్?
రాము: రిక్షా తొక్కుతాను మాష్టారూ...
మాష్టారు: అదేంట్రా నీకేమైనా పిచ్చా?
రాము: పిచ్చి నాకు కాదు మాష్టారూ.. మా నాన్నకు... నేను పరీక్షల్లో ఫెయిలయితే నాకు రిక్షా కొనిస్తానన్నాడు.

- ఎస్. వేణుగోపాల్, కరీంనగర్.

స్పెషల్

(ఇద్దరు వ్యక్తులు రైల్లో ప్రయాణం చేస్తూ మాట్లాడుకుంటున్నారు.)
మొదటి ప్రయాణీకుడు: మీ ఊరిలో ప్రస్తుతం విశేషంగా చెప్పుకోవడానికి ఏమైనా ఉన్నాయా!?!
రెండవ ప్రయాణీకుడు: దోమలు.... పందులు... జనాన్ని బాగానే పలుకరిస్తున్నాయి.

ఉద్యోగం లేదుగా!

శివయ్య: నీ కొడుకు నిరుద్యోగి అంటున్నావ్! మరి వాడికి పెళ్లి సంబంధాలు ఎందుకు వెదుకుతున్నావ్?
గురుమూర్తి: ఉద్యోగస్తురాలైన కోడలు పిల్ల దొరుకుతుందేమోనని చూస్తున్నా..! అప్పుడు ఆ కోడలే మా అబ్బాయిని ఉద్యోగం వచ్చేవరకు పోషిస్తుందికదా...!!

- జె.సుధాకరరావు పట్నాయక్, కాకినాడ,తూ.గో.

ఫుల్‌స్టాప్

టీచర్ : హాయ్ స్టూడెంట్స్! నేను నిన్న మీకు పాఠం ఎక్కడ వరకు చెప్పాను?
స్టూడెంట్ : నాకు తెలుసు టీచర్. మీరు నిన్న పాఠం "ఫుల్ స్టాప్" వరకు చెప్పారు.

అనుమతి

(టీచర్ అనుమతి తీసుకోకుండానే ఓ స్టూడెంట్ క్లాస్ లోపలికి వచ్చి కూర్చుంటాడు)
టీచర్ : ఏరా! నేను ఇక్కడే ఉన్నాను కదా. అడిగి రావాలని తెలీదా?
స్టూడెంట్ : ఊరుకోండి సార్! మేము క్లాస్‌లో ఉన్నప్పుడు మీరు ఎప్పుడైనా అడిగి వచ్చారా!!

- ఎం. శ్రీను, అరకు, విశాఖ.

నవ్వుల్-పువ్వుల్

నచ్చలేదు

ఇన్‌స్పెక్టర్ : ఏరా దొంగ రాస్కెల్..! అదే బట్టల దుకాణంలో మూడు సార్లు దొంగతనం చేయడానికి నీకెన్ని గుండెలురా...?!
దొంగ : ఏం చేయమంటారు సార్..! మా ఆవిడకు ఒక పట్టాన చీరలు నచ్చవు. తొలిసారి దొంగిలించిన చీరలు నచ్చక పోతే.. అవి మార్చుకోవడానికి మరో రెండుసార్లు అక్కడే దొంగతనం చేయాల్సివచ్చింది.

మతిమరుపు

మాలతి: హాలో కవితా...! మా ఆయన మతిమరుపుతో చచ్చిపోతున్నానే..!! మొన్న మార్కెట్‌కు వెళ్ళి వంకాయలు తెండి అంటే టెంకాయలు తెచ్చాడు.
కవిత: మీ ఆయన మా ఆయనకన్నా బెటర్ మాలతీ. మా వారు ఒకసారి నన్ను మార్కెట్‌లో చూసి దగ్గరికొచ్చి 'మిమ్మల్ని ఎక్కడో చూసినట్లుందండీ..!?' అన్నాడు.





సజీవ పాత్రలు...సంఘర్షణలు



సింహప్రసాద్ కలం నుంచి వెలువడిన 'నైవేద్యం'లో ఒక నవల, రెండు నవలికలు దర్శన మిస్తాయి. ఇవి మూడూ మూడు నేపథ్యాలలో జరిగిన మూడు సమ స్యాత్మక సంఘటనలు. పెళ్లైన తొలిరాత్రే భర్త నిరాదరణకు గురై...దూరమై...చివరి క్షణం వరకు ఒంటరిగానే మిగిలిపోయిన సీత కన్నీటి కథ 'నైవేద్యం'. తను శీలవతి కాదు అన్న అతని నోటి తోనే ఒక్క మంచిమాట చెప్పించుకోవాలని చివరిక్షణం వరకు ఎదురు చూసిన అమాయకురాలి జీవితం ఇది. అతను అడిగిందల్లా నవ్వుతూ ఇస్తుంది. కానీ అతని నుంచి ఒక్క చిరునవ్వు, ఒక ముద్దు, ఒక కౌగిలి, ఒక అనుభవం, ఒక చల్లనిమాట, ఒక స్నేహ హస్తం ఏదీ ఎరుగదు. చివరికి చనిపోతూ కూడా తనకోసం ఏదో మాట ఇచ్చిందని తెలిసి ఆశగా వెళ్తాడు. కానీ...అందులో వున్న ఒక అద్భుతమైన వస్తువును చూశాక అతనిలో పరివర్తన వస్తుంది. అప్పుడు ఆమెకోసం విపరీతంగా విలపిస్తాడు. పదిమంది ముందు ఆమె శీలవతేనని తప్పంతా తనదేనని ఒప్పుకుంటాడు. మనస్ఫూర్తిగా కర్మ కాండలు జరిపిస్తాడు. స్వాతి అనిల్ అవార్డు అందుకున్న నవల ఇది. నిజాయితీపరుడైన అధికారిని తీవ్రవాదులు కిడ్నాప్ చేస్తారు. అతడిని విడిపించుకోవడం కోసం స్వాతంత్ర్య సమరయోధుడైన అతని తండ్రి, లోకం తెలీని ఏడేళ్ల కూతురు, వానాకాలపు చదువులు చదువుకున్న భార్య, కాలేజీలో చదువుకుంటున్న కొడుకు ఏ విధంగా ప్రయత్నిం చారు? అతనికోసం ఎంతగా తల్లడిల్లిపోయారు? చివరికి ఎలా సాధించారు? అనేది 'హింసధ్వని' నవలిక కళ్లకు కడుతుంది. 'రోజా' సినిమాకన్నా చాలా ముందే వెలువడిన ఆరాటపోరాటాల నవలిక ఇది. పల్లెటూరి అందానికి, అమాయ కత్వానికి నిలువెత్తు నిదర్శనమైన లలితను ఓరోజు రాక్షసంగా అనుభవిస్తాడు రాజేష్. అయితే ఆ ఊరికో కట్టుబాటు వుంది. దాని ప్రకారం రాజేష్‌ను పదిహేను రోజులపాటు ఊరినుంచి వెలి వేస్తారు. ఆలోపు అతగాడిలో మార్పు వస్తే సరి. రాకపోతే తదుపరి విధించ వలసిన శిక్ష గురించి ఆలోచి స్తామంటారు పెద్దలు. ఇదంతా అనాగరికంగా అనిపించినా అతనిలో మార్పు తీసుకొస్తుంది. ఆ ఊరుమ్మడి విజయమే 'అనగనగా ఒక ఊరు'.

సజీవంగా మెదిలే పాత్రలు, వాటి మధ్య అనురాగాలు, సంఘర్షణలు పాఠకులలో ఆలోచ నలు రేకెత్తిస్తాయి.

నైవేద్యం, సింహప్రసాద్,
వెల-60/-, పేజీలు:268,
ప్రతులకు: అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు.

- కొమ్మాలపాటి అల

ప్రపంచీకరణ నేపథ్యంలో

రసర్ధురి రాజమల్లాచారి

డా॥ కన్నెగంటి రాజమల్లాచారి
వెల:50/-, పేజీలు:115
ప్రతులకు:
ఎస్. శ్రీనివాసాచారి(హెడ్‌మాస్టర్)
ఎం.పి.పి. స్కూల్, పెద్దబోయిలపల్లె,
యర్రగొండపాలెం, ప్రకాశం.



చరిత్ర గతినే మార్చివేసిన

మినీ కవిత- 2007

సంపాదకుడు: డా॥రావి రంగారావు
వెల: 66/-, పేజీలు: 92
ప్రతులకు:
నర్రా ప్రభావతి
4-290, గొడుగుపేట,
మంచిలీపట్నం.



మంచి ప్రయత్నం

మారిన పరిస్థితుల్లో సమాజానికి సరిపోయేట్లు టీవీ కార్యక్రమాలూ మారుతున్నాయి. రోజుకొక్కసారి వార్తల్ని ప్రసారం చేసే టీవీ ఈ రోజు నిరంతర వార్తా స్రవంతి చానళ్లతో ముందుకొచ్చింది. ఇంకా చెప్పాలంటే సీరియళ్లు, ప్రత్యేక కార్యక్రమాలతో నట్టింట్లో అనేక మందిని కట్టి పడేస్తోందంటే అతిశయోక్తికాదు. దేనికైనా ఒక పరిమితి ఉండాల్సిందే. అది దాటితే అమృతమైనా విషప్రాయమే. ఆ విధంగా టీవీ కార్యక్రమాలపై అభినందనలతో పాటు ఆక్షేపణల్ని సైతం సున్నితంగా సూచించేదే నాగసూరి వేణుగోపాల్ 'చానళ్ల సందడి ,- టెక్నాలజీ హడావుడి' పుస్తకం. వాస్తవానికి ఇందులోని వ్యాసాలు నాగసూరి 'టీవీక్షణం' కాలమ్‌లోనివే. ఈ వ్యాసాలు మొత్తం టీవీ కార్యక్రమాల గతిని మార్చాయనో, కార్యక్రమాల నిర్వా హకుల ఆలోచనల్ని మళ్లించాయనో చెప్పలేంగానీ ప్రతి విశ్లేషణలో అటు నిర్వాహకులు ఇటు వీక్షకులు చదివి తెలుసుకోదగ్గ అంశాలను ప్రతి పాదించాయని మాత్రం చెప్పొచ్చు. వ్యక్తుల అభిప్రాయాల ప్రకటన వ్యక్తిగత స్థాయిలోనైతే ఎవ్వరికీ అభ్యంతరకరం కాకపోవచ్చు. కానీ మీడియాలో మరీ ముఖ్యంగా బుల్లితెరపై పబ్లిక్ పార్టిసిపేషన్ పేర వస్తున్న కార్యక్రమంలో పార్టిసిపెంట్స్ అభిప్రాయాలు వందల, వేల మందిలోకి వెళ్తాయి. వాటిని ఆపటం ఎవరి తరమూ కాదు. సునిశిత అంశాల మీద జరిగే చర్చా కార్యక్రమాలను నిర్వహించేప్పుడు కార్యక్రమ సంధానకర్తలు జాగ్రత్తగా వ్యవహరించాలి. ఇకపోతే ఆ సాగుడు సీరియల్స్‌ను భరిస్తున్న ఓపికమంతులు సైతం పిడికిళ్లు బిగిస్తున్న సంఘటనలను చూస్తు న్నాం. ఇట్లాంటి సంఘటనలను - యాంకర్ల పోకడల్ని హెచ్చరిస్తూ... సృజనాత్మక కార్యక్రమాల్ని అభినం దిస్తూ... రాసిన వ్యాసాలు ఈ పుస్తకంలో ఉన్నాయి. కార్యక్రమ నిర్వహణ కత్తిమీద సాములాంటిదన్న నాగసూరి మాటలు అక్షరాలా నిజం. తులనాత్మకంగా సోదర భాషా కార్యక్రమాల్ని మన తెలుగు టీవీ కార్యక్రమాల్ని విశ్లేషించడం ఉపయో గకరంగా ఉంది. సినీ విమర్శ స్థాయికి, టీవీ విమర్శను తీసు కొస్తున్న నాగసూరి వేణుగోపాల్ కృషి అభినందనీయం. మంచి ప్రయత్నం కూడా.

చానళ్ళ సందడి
టెక్నాలజి హడావుడి,
నాగసూరి వేణుగోపాల్,
వెల:100/-, పేజీలు: 216,



ప్రతులకు :ఎస్.కె. పబ్లికేషన్స్, డోర్.నెం. 24-8-1, సమీరా రెసిడెన్సీ,విజయనగరం.

- సైదులు ఐనాల









వారెవా వారెన్

"వావ్! ఏం బొమ్మలు!! రెండు కళ్లూ చాలడం లేదు చూడ్డానికి" అనిపిస్తోందికదూ.

కానీ...ఆ గొప్పతనం అంతా 'జిమ్ వారెన్' కుంచెకే చెందుతుంది. వారెన్ 1949లో అమెరికాలో పుట్టాడు. అందరు పిల్లల్లాగే ఏడాది పిల్లాడిగా వున్నప్పటినుంచే బొమ్మలు గీయడం మొదలెట్టాడు. పెద్దయ్యాక ఏమవుతావు? అనడిగితే మాత్రం గొప్ప చిత్రకారుడనీ, మెజీషియన్ అనీ, రాక్ స్టార్ అనీ, ఆర్టిస్ట్ అనీ రకరకాలుగా చెప్పేవాడు. అయితే 1967లో ఆర్టిస్ట్ కావాలని నిర్ణయించుకున్నాడు. ప్రత్యేకించి గురువులెవ్వరి దగ్గరా నేర్చుకోకపోయినా హైస్కూలు స్థాయిలో ఆర్ట్‌కు సంబంధించి ప్రాథమిక విషయాలు తెలుసుకున్నాడు. కాలేజీలో వుండగా కొన్ని లైఫ్ డ్రాయింగ్ క్లాసులకు వెళ్లాడు. మ్యూజియమ్‌లలో బొమ్మలు చూసి ఇప్పటికీ కొత్త విషయాలు నేర్చుకుంటూనే వున్నాడు. 1981లో గ్రామీ అవార్డుతో పాటు ఎన్నెన్నో ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నాడు. పలు యానిమేషన్ సంస్థలకు బొమ్మలు వేసిస్తున్నాడు. ఎన్నో కామిక్స్ కూడా వేస్తున్నాడు. ఇంత గొప్పవాడైనా ఇదంతా సాధించడానికి వెనుక కుటుంబ సభ్యుల సహకారం ఎంతో వుందంటాడు వారెన్ వినయంగా.

OK
కథా నిలయం
శ్రీకాకుళం

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీక్కూడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకుని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫొటోను అతికించి పోస్టు చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలూ చెప్పండి. వాళ్లకు కూడా కలంస్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్: కలం స్నేహం, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

పేరు : చందిరెడ్డి అంజలి
చదువు: 5వ తరగతి
వయసు: 10 సం॥
స్కూలు: శ్రీ వాణి విద్యాలయం, యుపిఎస్, నంగునూరు
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు: పుస్తకాలు చదవడం, ఆటలు ఆడటం, టీవీ చూడడం
చిరునామా : చందిరెడ్డి అంజలి, గణపురం, నంగునూరు, మెదక్.

పేరు : స్వామి
చదువు: 4వ తరగతి
వయసు: 9 సం॥
స్కూలు: శ్రీవాణి విద్యాలయం యుపిఎస్, నంగునూరు.
లక్ష్యం: టీచర్ కావడం
హాబీలు : పుస్తకాలు చదవడం, టీవీ చూడడం
చిరునామా : స్వామి, సన్నాఫ్: కొమరయ్య, నంగునూరు, మెదక్.

పేరు : ఎ. పురుషోత్తం
చదువు: 6వ తరగతి
వయసు: 11 సం॥
స్కూలు: శ్రీవాణి విద్యాలయం యుపిఎస్, నంగునూరు
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు : ఆటలు ఆడడం, క్రికెట్ ఆడడం, కథల పుస్తకాలు చదవడం
చిరునామా : ఎ. పురుషోత్తం, సన్నాఫ్: రాజిరెడ్డి, గణపురం, నంగునూరు, మెదక్.

పేరు : ఎస్. సరస్వతి
చదువు: 10వ తరగతి
వయసు: 15 సం॥
స్కూలు: గురుకుల పాఠశాల
లక్ష్యం: మదర్ థెరిసాలా సేవ చేయడం
హాబీలు: సినిమాలు చూడడం, పుస్తకాలు చదవడం
చిరునామా : ఎస్. సరస్వతి, డాటరాఫ్: వి. లక్ష్మమ్మ, మార్తువారి పల్లె, చెఱుకూరి పల్లె, చిత్తూరు.

పేరు : బాలసర్వతి భవ్యశ్రీ
చదువు: 4వ తరగతి
వయసు: 9 సం॥
స్కూలు: శాతవాహన పబ్లిక్ స్కూల్
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు : పుస్తకాలు చదవడం, టీవీ చూడడం.
చిరునామా : బి.ఎస్.భవ్యశ్రీ, డాటరాఫ్: కామేశ్వరరావు, బాలిగాం జంక్షన్, శ్రీకాకుళం .

పేరు : చెందిరెడ్డి గణేష్
చదువు: 4వ తరగతి
వయసు: 9 సం॥
స్కూలు: శ్రీవాణి విద్యాలయం యుపిఎస్, నంగునూరు
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు : పేపర్ చదవడం, టీవీ చూడడం
చిరునామా : నక్క నిఖిల్, సన్నాఫ్: నారాయణ రెడ్డి, గణపురం, నంగునూరు, మెదక్.